


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**శనివారం** సెప్టెంబర్ 21, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - వర్ష
ఋతువుభాద్రపద మాసం - బహుళ పక్షం
తిథి:చవితి వారం:శనివారం(స్థిరవాసరే)
నక్షత్రం:అశ్విని దుర్ముహూర్తము:ఉ5.52 - 7.28
అమృతకాలం:రా2.02 - 3.32
రాహుకాలం:ఉ9.00 - 10.30
యమగండ/కేతుకాలం:మ1.30 - 3.00
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 21 వైఎస్ఆర్/కడప శనివారం 21 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 21 YSR/KADAPA Saturday, 21 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## ఖర్గే అత్యంత సీనియర్.. ఆయనను అవమానించడం తగదు

### ప్రియాంక గాంధీ

దిల్లీ: సెప్టెంబర్ 04. (తరణం బ్యూరో)కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ని ప్రధాని మోదీ అగౌరవపరిచారని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ వాద్రా ఆరోపించారు.మల్లికార్జున ఖర్గే రాసిన లేఖకు బదులివ్వకుండా ప్రధాని నరేంద్రమోదీ ఆయనను అవమానపరిచారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యంలో ఉన్న గొప్ప సంప్రదాయాన్ని అత్యున్నత స్థాయిలో ఉన్న నాయకులు పాటించకపోవడం దురదృష్టకరమని అసహనం వ్యక్తం చేశారు. ''భాజపా నాయకులు రాహుల్‌పై చేస్తున్న అభ్యంతరకరమైన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన భద్రత గురించి ఆందోళన చెందిన ఖర్గే ప్రధానికి లేఖ రాశారు. మోదీకి ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం, పెద్దలపై గౌరవం ఉంటే ఆయనే స్వయంగా ఈ లేఖకు సమాధానమిచ్చేవారు. కానీ అలాకాకుండా నడ్డా ద్వారా ఆయన లేఖ రాయించారు. అందులోనూ ఖర్గేను అవమానపరిచారు. 82 ఏళ్ల సీనియర్ నాయకుడిని అగౌరవపరచాల్సిన అవసరం ఏముంది? ప్రధాని తమ పదవికి ఉన్న స్థాయిని దృష్టిలోపెట్టుకొని సమాధానం ఇచ్చి ఉంటే ఆయనకు విలువ ఉండేది" అని ప్రియాంక మండిపడ్డారు.ఇటీవల బాజపా నాయకులు, ఎన్డీఏ మిత్రపక్షాలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని, వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మోదీకి లేఖ రాశారు. దీనిపై భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ గతంలో రాహుల్ ప్రధానిని ఇదేవిధంగా అవమానపరచలేదా? అని ప్రశ్నించారు. ''మోదీపై సోనియాగాంధీ 'మృత్యుబేహారీ' అని అవమానకర వ్యాఖ్యలు చేయలేదా? అప్పుడు కాంగ్రెస్ రాజకీయ నైతికతను మరిచిపోయిందా? గత ఐదేళ్లలో



ప్రధానిని మీ నేతలు 110 సార్లు అవమానించారు" అంటూ ఖర్గేకు మూడు పేజీల లేఖ రాశారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ హత్యకు కుట్ర జరుగుతోందంటూ పలువురు ఎన్డీయే నాయకులపై దిల్లీలోని తుగ్లక్ రోడ్ పోలీస్‌స్టేషనులో కాంగ్రెస్ నేతలు బుధవారం ఫిర్యాదు చేశారు. ఏఐసీసీ కోశాధికారి, పార్టీ సీనియర్ నాయకుడు అజయ్ మాకెన్ ఈ ఫిర్యాదు ప్రతిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు. రాహుల్‌పై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసినందుకుగాను రైల్వేశాఖ సహాయమంత్రి రవ్నీత్ బిట్టు, బులాణా నియోజకవర్గ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్, భాజపా నేతలు తర్వీందర్ సింగ్ మార్వా, రఘురాజ్ సింగ్‌ల పేర్లను ఫిర్యాదులో పేర్కొన్నారు.

## తిరుమల లడ్డూపై వివాదం.. బాధ్యులపై కఠిన చర్యలు

### డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్




అమరావతి: సెప్టెంబర్ 20. (తరణం బ్యూరో)తిరుమల లడ్డూ వివాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఎక్స్'లో ఓ సంస్థ ఫిర్యాదు చేస్తూ పెట్టిన పోస్టుకు ఆయన రిప్లై ఇచ్చారు.ఈ అంశంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు. వైకాపా హయాంలో ఉన్న తితిదే బోర్డే ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు వినియోగించడం అందరి మనోభావాలనూ దెబ్బతీసిందన్నారు.సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలిఆలయాల్లో జరిగే అంశాల పర్యవేక్షణకు జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మరక్షణ బోర్డు' ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందని పవన్ అభిప్రాయపడ్డారు. దీనిపై అన్ని వర్గాల వారితో జాతీయస్థాయిలో చర్చ జరగాలన్నారు. సనాతన ధర్మానికి ఏ రూపంలో ముప్పు వచ్చినా మనమంతా కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో తితిదే మహాప్రసాదమైన లడ్డూల తయారీలో వినియోగించిన నెయ్యిలో పంది కొవ్వు, గొడ్డు కొవ్వు, చేప నూనె వంటివి కలగలసి ఉండొచ్చనే అనుమానాన్ని గుజరాత్‌కు చెందిన నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డీడీబీ) కాఫ్ లిమిటెడ్ సంస్థ వ్యక్తం చేసినట్లు తెదేపా తెలిపింది. ఈ నెయ్యిలో పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని, అందులో పాలకు సంబంధించినవి కాకుండా ఇతరత్రా కొవ్వులు (ఫారిన్ ఫ్యాట్స్) కలగలిసి ఉన్నట్లు ఆ పరీక్షల్లో వెల్లడైందని వివరించింది. దీనిపై పెద్ద ఎత్తున దుమారం రేగుతోంది. ఈ విషయంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## 2026 మార్చి నాటికి నక్సలిజం అంతం చేస్తాం

### అమిత్ షా

దిల్లీ: సెప్టెంబర్ 20. (తరణం బ్యూరో)ఇటీవల ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టుల దాడులు పెరిగిపోతున్నాయి. ఈనేపథ్యంలో 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.హింసను వీడి లొంగిపోవాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ హింసాకాండలో 55 మంది బాధితులను ఉద్దేశించి ఆయన శుక్రవారం ఈమేరకు వ్యాఖ్యానించారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయించుకున్నారని అమిత్‌షా పేర్కొన్నారు. మావోయిస్టులు ఒకప్పుడు పశుపతినాథ్ (నేపాల్) నుంచి తిరుపతి వరకు కారిడార్ ఏర్పాటుచేయాలని భావించారని కానీ, మోదీ నేతృత్వంలో దాన్ని ధ్వంసం చేశామన్నారు. ఈసందర్భంగా హింసను, ఆయుధాలను వదిలేసి లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే మావోయిస్టుల అంతానికి ఆల్- అవుట్ ఆపరేషన్ నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఛత్తీస్‌గఢ్‌లోని నాలుగు జిల్లాల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా జరిపిన ఆపరేషన్లలో భద్రతా బలగాలు గణనీయమైన విజయాన్ని సాధించారన్నారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో మావోయిస్టుల



హింసాకాండ బాధితులకు హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ త్వరలో సంక్షేమ పథకాన్ని రూపొందిస్తుందన్నారు. ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణతో పాటు సంక్షేమ కార్యక్రమాల ద్వారా బాధితులకు సహాయం అందిస్తామని షా వెల్లడించారు.

## ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

దిల్లీ: సెప్టెంబర్ 20. (తరణం బ్యూరో)ఓటుకు నోటు కేసులో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఊరట లభించింది. కేసును వేరే కోర్టుకు బదిలీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. భారాస ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది.కేసును బదిలీ చేయాలన్న ఆయన విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ పిటిషన్‌పై విచారణను ముగించింది. కేసు విచారణపై విశ్రాంత జడ్జి పర్యవేక్షణకూ అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. భవిష్యత్‌లో సీఎం జోక్యంపై ఆధారాలుంటే కోర్టుకు వెళ్లొచ్చని తెలిపింది.''స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారు. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలి. కేసు విచారణలో సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోకూడదు. సీఎం, హోంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదు. విచారణ జరుగుతున్న దశలో జోక్యం చేసుకోలేం" అని సుప్రీంకోర్టు పేర్కొంది.విచారణ సందర్భంగా



రేవంత్‌రెడ్డికి సుప్రీంకోర్టు పలు సూచనలు చేసింది. తమ తీర్పులపై అభిప్రాయం చెప్పే హక్కు అందరికీ ఉంటుందని.. ప్రజా జీవితంలో ఉన్నవారు ఆచితూచి మాట్లాడాలని పేర్కొంది. గతంలో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన సందర్భంగా చేసిన వ్యాఖ్యల విషయంలో రేవంత్‌రెడ్డి చెప్పిన క్షమాపణలను సుప్రీంకోర్టు అంగీకరించింది.

## తిరుమల లడ్డూ వివాదం

### వెంటనే నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి: సెప్టెంబర్ 20. (తరణం బ్యూరో)శ్రీవారి లడ్డూ తయారీలో అపవిత్ర పదార్థాలు వినియోగించిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారంపై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆందోళనలు, భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది.గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థ సారధితో పాటు ఉన్నతాధికారులతో తిరుమల అంశంపై సీఎం సమీక్షించారు. లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై ఈ రోజు సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని తితిదేఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చించి చర్యలు తీసుకుంటామని సీఎం ప్రకటించారు. భక్తుల విశ్వాసాలు, ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని సీఎం చంద్రబాబు అన్నారు.చంద్రబాబుతో మాట్లాడిన కేంద్రమంత్రి నడ్డా..తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఆరా తీశారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరారు.

## అక్టోబర్ 1 నుంచి వివాద్ సే విశ్వాస్ 2.0.. నోటిఫై చేసిన కేంద్రం




దిల్లీ: సెప్టెంబర్ 20. (తరణం బ్యూరో)ప్రత్యక్ష పన్ను వివాదాల్ని పరిష్కరించడానికి తీసుకొచ్చిన వివాద్ సే విశ్వాస్ 2.0 పథకం అమలు తేదీని కేంద్రం నోటిఫై చేసింది.అక్టోబర్ 1 నుంచి ఈ పథకం అమల్లోకి రానుందని శుక్రవారం తెలిపింది. ప్రత్యక్ష పన్ను అప్పీళ్ల సెటిల్‌మెంట్ కోసం ఈ ఏడాది జులైలో ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో ఈ పథకం గురించి నిర్మలా సీతారామన్ ప్రకటించిన సంగతి తెలిసిందే.ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వివిధ న్యాయ వేదికల్లో రూ.35 లక్షల కోట్ల విలువైన 2.7 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈనేపథ్యంలో బడ్జెట్‌లో ఈ పథకాన్ని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పన్ను విధానాలను సరళీకరించడంతో పాటు, పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన సేవలను మెరుగుపరిచి, చిక్కుముడులు తగ్గించాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వివాద్ సే విశ్వాస్ 2.0కు సంబంధించిన నిబంధనలు, ఫారాలు వచ్చే వారం నుంచి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని డెలాయిట్ ఇండియా పార్ట్‌నర్ కరిష్మా ఆర్ ఫాటర్మేకర్ పేర్కొన్నారు.ఎన్‌పీఎస్ వాత్సల్య: ఏడాదికి ₹10వేల పెట్టుబడితో రిటైర్మెంట్ నాటికి ₹10 కోట్లు!ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన వివాదాలు/ అప్పీళ్ల పరిష్కారం కోసం 2020లోనూ ఈ పథకాన్ని కేంద్రం తీసుకొచ్చింది. వివాద్ సే విశ్వాస్ పేరిట అమల్లోకి వచ్చిన ఈ స్కీమ్‌ను సుమారు లక్ష మంది పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకున్నారు. దీంతో రూ.75వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు సమకూరాయి. ఈనేపథ్యంలో 2.0కు కేంద్రం శ్రీకారం చుట్టింది. 2024 జులై 22 నాటికి సుప్రీంకోర్టు, హైకోర్టులు, ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రైబ్యునళ్లు, కమిషనర్లు/ జాయింట్ కమిషనర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న పన్ను చెల్లింపులకు సంబంధించి వివాదాలు/ అప్పీళ్లను ఈ స్కీమ్ కింద పరిష్కరించుకోవచ్చు.

# మద్యం సేవించి మోటార్ సైకిల్ నడిపిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా

కడప సెప్టెంబర్20 (తరణం క్రైమ్ రిపోర్టర్) మద్యం సేవించి మోటార్ సైకిల్ నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ వ్యక్తి కి 7రోజుల జైలు శిక్ష, రూ 3000/- జరిమానా విధిస్తూ కడప ఫస్ట్ స్పెషల్ జె ఎస్ సి ఎం కోర్టు తీర్పు చెప్పింది. వివరాలు అల్ల రమేష్ రెడ్డి, వయసు 41 సం.లు, ఈ నెల 18వ తేదీన మద్యం సేవించి మోటార్ సైకిల్ నడుపుతూ కడప ట్రాఫిక్ పోలీసు బ్రీత్ అనలైజర్ సహాయముతో తనిఖీ నిర్వహించగా పట్టుబడ్డాడు. దీనిపై సి ఆర్ నెంబర్ 248/2024 గా281డీఎన్ఎస్-2023, సెక్షన్ 185 ఎం వి యాక్ట్ సెక్షన్ ల క్రింద సిఐ, డీ.కే జావీద్ కేసు నమోదు చేశారు. విచారణలో సాక్షాధారాలతో నేరం రుజువు కావడంతో గౌరవ ఫస్ట్ స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రీమతి మంగళ గౌరీ శిక్ష విధించినట్లు కడప ట్రాఫిక్ సి.ఐ డీ.కే జావీద్ తెలియజేశారు

# బి .రామకృష్ణ వన్ టౌన్ సిఐ గా బాధ్యతలు స్వీకరణ

కడప సెప్టెంబర్ 20 (తరణం క్రైమ్ రిపోర్టర్) కడప వన్ టౌన్ సిఐ గా బి రామకృష్ణ గురువారం బాధ్యతలను చేపట్టారు 2004 బ్యాచ్కు చెందిన ఈయన గతంలో జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులను నిర్వహించారు సిఐగా పదోన్నతి పొందిన తర్వాత కడప చిన్న చౌక్ అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పనిచేశారు ప్రస్తుతం కర్నూలు నుంచి కడప వన్ టౌన్ బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ మాట్లాడుతూ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు నిర్మూలనకు తమ వంతుగా కృషి చేస్తానన్నారు

# అర్హులైన వేద పండితులు నిరుద్యోగ భృతి కోసం దరఖాస్తు చేసుకోండి

## - ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 20(తరణం విలేఖరి) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అందిస్తున్న నిరుద్యోగ భృతి పథకంలో భాగంగా అర్హులైన నిరుద్యోగ వేద విద్యను అభ్యసించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ ఓ ప్రకటనలో తెలియజేశారు. కడప జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ వేద పండితులు ఆధార్ కార్డు, అకౌంట్ బ్యాంక్ పాసుబుక్ జిరాక్స్ కాపీలు అలాగే వేద విద్యను అభ్యసించిన సర్టిఫికెట్లు మరియు నిరుద్యోగులమని డిక్లరేషన్ ఫామ్ తో సహా పూర్తి వివరాలతో ఈనెల 25 తేదీ లోపల జిల్లా దేవాదాయ శాఖ కడప వారి కార్యాలయానికి సమర్పించవలసిందిగా అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ తెలియజేశారు. వివరాల కొరకు సెల్ నెంబర్ 9491000681సంప్రదించగలరు.

# జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ నందు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య






ముద్దనూరు సెప్టెంబర్ 20( తరణం విలేకరి) ముద్దనూరు బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరిగిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమం లో మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య పాల్గొన్నారు. విద్యార్థులకు దోమ గ్రుడ్డు, లార్వా, పై అవగాహనా శిబిరం ఏర్పాటు చేశారు, హై స్కూల్ నందు తొట్లు, తీసిపారవేసిన సైకిల్ టైర్లు ట్రాక్టర్ టైర్లు, వాషింగ్ మిషన్లు, ఫ్రిజ్, వీధి రోళ్ల లో నీరు నిల్వ ఉన్న యెడల ఆడ ఏనాఫిలిష్ దోమగ్రుడ్లు పెట్టడం వలన దోమ లార్వాగా మారి, దోమ గామారి కుట్టడం వలన మలేరియా, డెంగు, చిక్కున్ గుణ్య జబ్బులు వస్తాయని విద్యా ర్థులకు ఆరోగ్యవిద్య ద్వారా తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకోవడం (హ్యాండ్ వాష్ ), ప్రతి శుక్రవారం ఫ్రైడే %డ%డ్రై డే పాటించడం, వలన దోమ లు గ్రుడ్లు పెట్టకుండా చూడవచ్చని లక్ష్మయ్య తెలిపారు. డ్రైనేజస్ లో నీరు నిల్వలేకుండా చూసుకో వాలని, అబేట్ ద్రావణం డ్రై నే జస్ లో పిచి కారి చేయాలని ఆయ న తెలిపారు. దోమ కుట్ట కుండా దోమ తెరలు వాడాలని కోరారు. తీసి పారవేసిన సైకిల్ టైర్స్, టెంకాయ బోండాలు, బహిరంగ ప్రదేశాలలో లేకుండా కాల్చి వేయాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం లో తొట్లు శుభ్రపరచి బా గా ఒక గంటఆరబెట్టి నీళ్లు పట్టు కోమని ప్రజ లకు తెలియ జెయాలని అన్నారు. ఈ కార్యక్రమం లోఏ యన్ యం ఇందిరమ్మ,ఆశా కార్యకర్తలు సంధ్య, నీలవేణి, జిల్లా పరిషత్ బాలిక ల హైస్కూల్ హెడ్ మాస్టర్ ఆవుల శ్రీనివాసులు ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల మత్తును “సంకల్పం”తో తరిమేద్దాం

## - విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టీ
## విద్యార్థులకు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చిన జిల్లా పోలీసులు




కడప సెప్టెంబర్ 20 (తరణం క్రైమ్ రిపోర్టర్)మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను యువతకు వివరించి, వారిని చైతన్యపర్చి, మాదక ద్రవ్యాలపై పోరాటం చేసేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “సంకల్పం” కార్యక్రమాన్ని గురువారం భోగాపురం మండలం మిరాకిల్ ఇంజనీరింగు కళాశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం రేంజ్ డిఐజి శ్రీ గోపినాథ్ జెట్టి, ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డివిజి గోపీనాథ్ అట్టి మాట్లాడుతూ - యువతను మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండాను, అలవాటు నుండి దూరం చేసేందుకు, వారిలో చైతన్యం నింపేందుకు జిల్లా పోలీసు శాఖ 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు రూపొందించిన 100రోజుల ప్రణాళికలో భాగంగా పోలీసుశాఖ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతీరోజూ చర్యలు చేపడుతుందన్నారు. గతంలో కంటే మాదక ద్రవ్యాల వినియోగం వేగంగా పెరుగుతున్నట్లుగా సర్వేలు తెలుపుతున్నాయన్నారు. దేశం అభివృద్ధి చెందే క్రమంలో ప్రజల ఆదాయం పెరగడంతోపాటు, అలవాట్లు కూడా రోజురోజుకు మారుతున్నాయన్నారు. ఇందులో భాగంగా వ్యసనాలకు డబ్బులు ఖర్చు చేస్తూ, మద్యం, మత్తు కలిగించే వాటిపట్ల ఆకర్షితులవుతూ ప్రక్క దారిపడుతున్నారన్నారు. కొన్ని డ్రగ్స్ ను న్యాయబద్ధంగా తయారుచేస్తూ, వైద్యంలో వినియోగిస్తుంటే, మరికొన్ని రకాల మత్తు కలిగించే గంజాయి, నల్లమందు పంటలను అక్రమంగా పండిస్తున్నారన్నారు.ఇటీవల కాలంలో 10వేల ఎకరాల్లో గంజాయి పంటను నాశనం చేసి, 3000 మందిని అరెస్టు చేసామన్నారు. గంజాయి పండించే రైతుల జీవనోపాధికి పెద్ద పీట వేస్తూ, ప్రత్యామ్నాయ పంటలను పండించేందుకు విత్తనాలను ఉచితంగా ఏజన్సీ ప్రాంతాల్లో గత రెండు మాసాల్లో అందించామన్నారు. మాదక ద్రవ్యాలకు నియంత్రణకు అరెస్టుల కంటే అవగాహన కల్పించేందుకు ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నది ఒకరి సమస్య కాదని, సమస్య ప్రతీ ఒక్కరదని, సమాజానిదని, వాటిని నియంత్రించే బాధ్యత ప్రతీ పౌరునిపై ఉందన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయడం, మత్తు పదార్థాలకు అలవాటుపడిన వారిని వాటిని బయటపడేందుకు వారికి సహాయపడడం, అక్రమంగా మాదక ద్రవ్యాలను వినియోగిస్తున్న కలిగివున్న, విక్రయిస్తున్న వారి సమాచారాన్ని పోలీసువారికి అందించాలన్నారు. యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండే విధంగా ప్రతీ ఒక్కరూ చేయిచేయి కలిపి పని చేయాల్సిన అవసరం ఉందని విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టీ అన్నారు.నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం వలన చాలా కుటుంబాలు, యువత నాశనమవుతున్నారన్నారు. సమాజానికి హాని కలిగించే మాదక ద్రవ్యాల నియంత్రణ, నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేస్తున్నాయన్నారు. జిల్లా పోలీసుశాఖ యువతలో చైతన్యం తీసుకొని వచ్చేందుకు మంచి ఉద్దేశ్యంతో 'సంకల్పం' కార్యక్రమంను చేపట్టడం అభినందనీయమన్నారు. సాంకేతికతను మాదక ద్రవ్యాల నియంత్రణకు వినియోగించి, సత్ఫలితాలు సాధించాల్సిన అవసరముందని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణ అన్నది నేడు సమాజం ఎదుర్కొంటున్న పెద్ద ఛాలెంజ్ అని అన్నారు. ప్రస్తుతం మారుమూల గ్రామాల్లో సైతం గంజాయి వినియోగం పెరిగిపోయిందన్నారు. మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు అరెస్టులు చేపట్టేకంటే అవగాహన కల్పించడంతోనే నిర్మూలించ వచ్చునని భావించి యువతలో చైతన్యం తీసుకొని వచ్చి, వారిని మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా ఉండేందుకు, వాటి అలవాటు నుండి బయటపడేందుకు 'సంకల్పం' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. విద్యార్థులు ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని, కాని డ్రగ్స్ ఒకసారి వినియోగించడం వలన త్వరితగతిన వాటికి బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని విద్యార్థి దశలో ఉన్నప్పుడు గ్రహించలేరన్నారు. డ్రగ్స్ కు బానిసలుగా మారిన యువత వారి అలవాట్లుకు సరిపడే డబ్బులు లేక చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడి నేరస్థులుగా మారుతున్నారన్నారు.నేరస్థులుగా మారిన వారిపై పోలీసు నిఘా ఉంటుందని, వారు ఏ ఉద్యోగంలో చేరినా, విదేశాలకు వెళ్ళాలనుకున్నా పోలీసు వెరిఫికేషనులో వారి నేరచరిత బయటపడుతుందని, తద్వారా ఉపాధి, అవకాశాలు కోల్పోతారన్నారు. అంతేకాకుడా, గంజాయి కేసుల్లో నిందితులుగా పట్టుబడితే 20 సం.లు వరకు జైలుశిక్ష పడే అవకాశం కూడా ఉందన్నారు. కావున, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని, ఒకవేళ అలవాటు పడిన వారెవరైనా ఉంటే ఎటువంటి సంకోచం లేకుండా డీ అడిక్షన్ సెంటరులో ప్రాధమిక స్థాయిలో చికిత్స పొందితే, వాటి నుండి బయటపడ వచ్చునని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.మిరాకిల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్, మిరాకిల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సిఈఓ లోకం ప్రసాదరావు, ప్రభుత్వ సైక్రియాటీ హెచ్.ఓ.డి. డా|| మల్లిక విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలనికోరారు.

మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను తెలియపరుస్తూ జిల్లా పోలీసుశాఖ రూపొందించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషను, ప్రదర్శించిన వీడియోలు విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేసాయి. మాదక ద్రవ్యాలను నియంత్రించుటలో భాగంగా మిరాకిల్ ఇంజనీరింగు కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యం, స్థానిక ఇన్స్ పెక్టరు వారితో యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేసారు. మాదక ద్రవ్యాలపై యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన బ్రోచర్ను విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టీ ఆవిష్కరించారు. డ్రగ్స్ పట్ల విద్యార్థులకు అవగాహన ఎంత వరకు ఉందోతెలుసుకొనేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన క్వచ్చన్ పేపరును విద్యార్థులకు అందజేసి, జవాబులు రాబట్టారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, తమ చుట్టూ ఉన్న వారిని కూడా మాదక ద్రవ్యాలకు దూరం చేసేందుకు తమవంతు కృషి చేస్తామని, ఏదైనా సమస్య ఉంటే యాంటీ డ్రగ్ కమిటీ దృష్టికి తీసుకొని వెళ్ళాలని కోరారు. విద్యార్థులతో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల విద్యార్థులను డ్రగ్స్ వినియోగం, కలిగివున్న వారి సమాచారంను అందించేందుకు కళాశాల్లో డ్రాప్ బాక్సు లను జిల్లా పోలీసులు ఏర్పాటు చేసారు. అదే విధంగా డ్రగ్స్ కి అలవాటుపడిన విద్యార్థులను వాటి నుండి బయట పడేందుకు సహాయాన్ని అందించేందుకు యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలల్లో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.అనంతరం, డిఐజి గోపీనాథ్ జట్టీ మిరాకల్ ఇంజనీరింగు కళాశాలకు డ్రగ్స్ పట్ల అవగాహన కలిగిన కళాశాల ధృవపరుస్తూ సర్టిఫికేటును కళాశాల అధినేత లోకం ప్రసాదరావు, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అందజేసారు.ఈ కార్యక్రమంలో మిరాకిల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్, మిరాకిల్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సిఈఓ లోకం ప్రసాదరావు, ప్రభుత్వ సైక్రియాటీ హెచ్.ఓ.డి. డా|| మల్లిక, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, మిరాకిల్ ఇంజనీరింగు కాలేజ్ డీన్ డా. బి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డా. ఎ.అర్జునరావు, పలువురు సిఐలు, ఎస్ఐలు, మిరాకిల్ కళాశాల ప్రొఫెసర్స్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - టిడిపి నేతలు సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి ,సానపు రెడ్డి శివ కొండారెడ్డి కడప నగర టిడిపి అధ్యక్షుడు,



కడప సెప్టెంబర్ 20 ( తరణం విలేఖరి) ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టిడిపి నేతలు సానపు రెడ్డి రవి శంకర్ రెడ్డి రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి , సానపురెడ్డి శివకొండారెడ్డి కడప నగర టిడిపి అధ్యక్షు లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అల్లా బకాష్ అంగడి వద్ద హబీబుల్లా వీధిలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు అయిన సందర్భంగా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ” జనసేన, టిడిపి ,బిజెపి” ,కూటమి సహకారంతో ప్రభుత్వాన్ని నెలకొల్పిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెనుతిరిగి చూడకుండా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధిని కూడా ప్రోత్సహించే విధంగా ముందుకు దూసుకెళ్తున్నారని అన్నారు . బుడమేరు వాగు కు గండ్లు పడి ఇటీవల సంభవించిన భారీ వరదల కారణంగా విజయవాడ నగరం అతలాకుతలమైన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులు స్వయంగా రంగం లోకి దిగి రాత్రి ,పగలు అనే తేడా లేకుండా పరిస్థితులను చక్కదిద్దడంలో సఫలీకృతులైనార నీ అన్నారు వరదల కారణంగా నష్టపోయిన ప్రజానీకానికి అండగా ఉన్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నగర టిడిపి నేతలు మురికి నాటి రామాంజనేయులు ఒకటవ డివిజన్ ఇంచార్జ్ , మురికి నాటి శ్రీధర్ రెండవ డివిజన్ ఇంచార్జ్, విజయలక్ష్మి 32 వ డివిజన్ ఇంచార్జ్,జల తోటి జయ కుమార్ ,అల్లా ప్రకాష్ ,ప్రేమ కుమార్ క్రిస్టియన్ సెల్,ఆనంద్ రావు, ఎం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన వాల్ పోస్టర్ ఆవిష్కరించిన గవర్నమెంట్ హాస్పిటల్ స్టాఫ్ నర్సు జీవమ్మ



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 20(తరణం విలేఖరి) :కడప జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 15 రోజులు పాటు జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాల “వాల్ పోస్టర్” శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమం చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం గవర్నమెంట్ హాస్పిటల్ స్టాఫ్ నర్సు జీవమ్మ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మంగారి మఠం గవర్నమెంట్ హాస్పిటల్ స్టాఫ్ నర్సు జీవమ్మ మాట్లాడుతూ ఎక్కువగా యువత సరదాల కోసం గంజాయి మాదకద్రవ్యాలు వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తమ మండల పరిధిలోని ఎక్కడైనా గాని అక్రమంగా మత్తు పదార్థాలు అమ్మిన మరియు సేవించిన వారిపై చర్యలు తీసుకోవడానికి సహకరిస్తానని అన్నారు. మండల పరిధిలో ఎవరైనా గాని అక్రమంగా గంజాయి మాదకద్రవ్యాలు వంటి మత్తు పదార్థాలు అమ్మిన మరియు తీసుకున్నా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం అందిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. చేయి చేయి కలిపి మత్తు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమం చారిటబుల్ ట్రస్టు టీం, ల్యాబ్ టెక్నీషియన్ రమణ కుమార్, ఫార్మసిస్ట్ ఎస్తేరు రాణి, సుదర్శన్ లు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుక అందిస్తాం

### వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇసుక గురించి వివరించిన కలెక్టర్ ఆనంద్






నెల్లూరు, సెప్టెంబర్ 20(తరణం బ్యూరో )జిల్లాలో ప్రజలకు సులభతరంగా, పారదర్శకంగా ఇసుకను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించారు.గురువారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి ఏపీ సాండ్ మేనేజ్మెంట్ సిస్టం (ఏపీ సాండ్ పోర్టల్) పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ జిల్లాలో ఇసుక పంపిణీ వివరాలను సీఎంకు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇసుకను అందిస్తున్నామని, ప్రస్తుతం 30 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉ ందని చెప్పారు. పోతిరెడ్డి పాలెం, సంగం, సురాయపాలెం స్టాక్ యార్డ్ ల నుంచి ఇసుకను సరఫరా చేస్తున్నామని చెప్పారు. డీసిల్టేషన్ ప్రక్రియ కూడా చేపట్టినట్లు చెప్పారు. అక్టోబర్ 15 నుంచి పల్లిపాడు, మినగల్లు, విరువూరు, పడమటి కంభంపాడులో ఓపెన్ ఇసుక రీచ్ లు మాన్యువల్ పర్మిషన్ తో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. దీంతో ప్రజలకు మరింత అందుబాటులో ఇసుక లభ్యమవుతుందన్నారు. ఇప్పటికే రూ. 380 నుంచి ధర తగ్గించి రూ. 350 కు టన్ను ఇసుకను అందిస్తున్నట్లు తెలిపారు. స్టాక్ యార్డ్ లలో ఆలస్యం లేకుండా వాహనాలకు ఇసుకను లోడ్ చేసి పంపేలా చర్యలు చేపట్టామని సీఎంకు వివరించారు. ఇసుక అవసరమైన ప్రజలందరూ కూడా ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు %యిఅ. ఖజా. స్రశీజ.ఱఅ% ఆన్లైన్ పోర్టల్ లో జనరల్ కన్స్యూమర్ గా ఇసుకను బుక్ చేసుకోవచ్చని, స్థానిక సచివాలయాల్లో కూడా ఇసుకను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ప్రజలకు నిబంధనలను సులభతరం చేసి ఇసుకను సరఫరా చేయడంపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడా ఇసుక కొరత లేకుండా, ఆలస్యం లేకుండా ఇసుకను అందించాలన్నారు. సచివాలయాలు, ఆన్లైన్ పోర్టల్ లో ఇసుక బుక్ చేసుకున్న వారికి స్లాట్ ల వారీగా సమయం కేటాయించి ఎక్కడా ఆలస్యం లేకుండా ఇసుకను పంపిణీ చేయాలని సూచించారు. ఇసుక పంపిణీ విధానం పట్ల ప్రజలందరూ కూడా అభినందించేలా పనిచేయాలని కలెక్టర్లకు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కార్తీక్, మైన్స్ డిడి శ్రీనివాస్ కుమార్, డిటిసి చందర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ రాజశేఖర్, ఆర్డీవో మలోల తదితరులు పాల్గొన్నారు.

# ఆకలితో ఎవరు ఇబ్బందులు పడకూడదు

### గత వైకాపా ప్రభుత్వంలో రాజకీయ కక్షతో అన్నా క్యాంటిన్లు మూసివేత గూడూరులో అన్నా క్యాంటీన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్



నెల్లూరు సెప్టెంబర్ 20(తరణం బ్యూరో )పేదవాడి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తే.. గత వైకాపా ప్రభుత్వం రాజకీయ కక్షతో వాటిని మూసి వేసారని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. టిడిపి ప్రభుత్వంలో మళ్ళీఅన్నా క్యాంటీన్లను పునరుద్ధరించడం జరిగిందని గూడూరులో క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్,టిడిపి నాయకులు కలిసి ప్రారంభించారు. పేదలకు భోజనం వడ్డించారు. మొదటిరోజున ఎమ్మెల్యే.. వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్ధం భోజనానికి దాతలుగా వ్యవహరించారు.అందరూ కలిసి భోజనం చేశారు. ప్రారంబోత్సవం అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ.. ఆకలితో ఎవరూ ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న క్యాంటీన్లను ప్రారంభించారని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో రాజకీయ కక్షతో అన్నా క్యాంటీన్లను మూసివేసి పేదవారికి అన్యాయం చేశారని పేర్కొన్నారు. తాజాగా టిడిపి ప్రభుత్వంలో తిరిగి అన్నా క్యాంటీన్లు ప్రారంబిస్తున్నామని, నాణ్యమైన భోజనం అతి తక్కువ ధరకు అందిస్తున్నామని తెలిపారు. గూడూరు డివిజన్లో టిడిపికి అండగా ఉన్న గంగా ప్రసాద్ పై వైకాపా నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని.హెచ్చరించారు. ఎంతోమంది యువ నాయకులను ఆయన ప్రోత్సహించారనివివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు,ఎమ్మెల్యే సతీమణి పాశిం సంధ్యారాణి, నాయకులు శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి,బిల్లు చెంచురామయ్య ,పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు, వెంకటేశ్వర రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, చంద్రనీల్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

### బిజెపి నాయకులు పోతు గుంట రమేష్ నాయుడు, సాయి లోకేష్




రాజంపేట. సెప్టెంబర్.20 (తరణం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు సందర్భంగా రాజంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదిన పుష్కరించుకొని సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు సేవా పక్షోత్సవాలు లో భాగంగా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచం మెచ్చిన నాయకుడు, భారతదేశాన్ని కీర్తి ప్రతిష్టలు పెంచడంలో దేశ మౌలిక వసతులు పెంపొందించడంలో, ఆర్థికంగా ప్రపంచంలో ఐదో స్థానంలో భారతదేశాన్ని ఉంచడం ఎంతో గర్వంగా ఉందన్నారు. 2047కు భారత్ ప్రపంచంలో మూడవ అగ్రగామి దేశంగా ఉంచడానికి దీక్షిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని ఆయన పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు స్వచ్ఛభారత్,అమ్మ పేరుతో చెట్టు నాటడం, వికలాంగులకు పరికరాలు పంచడం,రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం,వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందించి విషయమని వారన్నారు. మెగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన కారణంగా సుమారు 60 యూనిట్ల బ్లడ్ ను యువకులు డొనేట్ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్నెంట్ నాగేశ్వర రాజు, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మస్తానయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ రాంప్రసాద్, బిజెపి జిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు సునీత నారాయణ వర్మ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాజు,బిజెపి నాయకులు పి. నాగేశ్వరరావు, సుబ్బారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ,పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.సూర్యచంద్ర, తోట నగేష్, కళ్యాణ్, కళావతి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలో పచ్చదనం, ప్రజారోగ్యానికి పెద్దపీట

### కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి.



మదనపల్లె సెప్టెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : కురవంక పంచాయతీలో పచ్చదనం,పరిశుభ్రత, ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు సర్పంచ్ పసుపులేటి చలపతి స్పష్టం చేశారు. శుక్రవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ -2024లో భాగంగా అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. పంచాయతీ పరిధిలో మొక్కలు ఎక్కువ సంఖ్యలో నాటి పరిరక్షించడం ద్వారా పర్యావరణాన్ని పెంపొందిస్తున్నా మన్నారు. అదేవిధంగా కాలుష్య రహిత పంచాయతీగా కురవంకను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. పంచాయతీ అభివృద్ధిలో అధికారుల సహకారం మరువలేనిదన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షబానా,బోయపాటి మురళి,వార్డు మెంబర్ నాగరాజు,శీనా సార్ మరియు పంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతూ చెట్ల ను సంరక్షించాలి

### టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు.




మదనపల్లి సెప్టెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతూ చెట్ల ను సంరక్షించాలని మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు అన్నారు. శుక్రవారం స్థానిక శేషప్ప తోట నందు స్వచ్ఛతాహిసేవ - 2024 పథకం క్రింద మొక్కలు నాటే కార్యక్రమం స్థానిక సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో భాగంగా సచివాలయ సిబ్బంది తో కలసి మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు మరియు శేషప్ప తోట రెసిడెన్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యుల కలసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు అధిగమించాలన్న కాలుష్యానికి దూరంగా ఉండాలంటే అది చెట్ల వల్లనే సాధ్యమవు తుందన్నారు. కావున ప్రతి ఒక్క కుటుంబం ఒక మొక్క నాటడం తో పాటు చెట్టు ను సంరక్షించా లన్నారు. ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య, అశ్విని, నిర్మల, సతీష్, ప్రేమ్ కుమార్, శ్రావణి, సుగుణ, రుక్మిణి, అలేఖ్య మరియు అసోసియేషన్ సభ్యులు సరస్వతమ్మ, అంజనీ దేవి లు పాల్గొన్నారు.

# మదనపల్లె మున్సిపల్ ఆర్.వోగా విజయ కుమాం



మదనపల్లె సెప్టెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లె మున్సిపల్ రెవెన్యూ ఆఫీసరుగా దోగుపర్తి విజయకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కమిషనర్ కే.ప్రమీలకు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో గుడివాడ మున్సిపాలిటీ లో ఆర్.వోగా విధులు నిర్వహించడం జరిగిందని, బదిలీపై అన్నమయ్య జిల్లా,మదనపల్లి మునిసిపాలిటీ రావడం జరిగిందన్నారు. మదనపల్లి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి, మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అధికారుల తో కలిసి సమన్వయంతో ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు. నూతన ఆర్.వోగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమారుకు కమిషనర్ కె.ప్రమీల, ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఈ నెల 22 వ తేది ఉచిత కంటి చికిత్సా శిబిరం




మదనపల్లి సెప్టెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చెన్నై శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో ప్రతి నెలా నాల్గవ ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు ఉచిత కంటి చికిత్సా శిబిరం నిర్వహించ బడునని నిర్వాహకులు చిన్ని తెలిపారు. ఈ నెల నాల్గవ ఆదివారం 22వ తేది కూడా యధావిధిగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున కంటి లో శుక్లం వారు, చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకో వాలని కోరారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం రెండు వరకు శిబిరం కొనసాగు తుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు చిన్ని 9440078976, 9849173171 నెంబర్లు ను సంప్రదించాలని కోరారు.

# వైసిపి నేతల అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### టిడిపి నగర అధికార ప్రతినిధి డాక్టర్ జిలాన్ భాష ,



కడప సెప్టెంబర్ 20 (తరణం విలేఖరి) ,తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై నిన్నటి రోజు వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు టిడిపి నగర అధికార ప్రతినిధి డాక్టర్ జిలాన్ భాష తెలిపారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డు విషయంపై గత "వైసిపి " ప్రభుత్వం తప్పు మీద తప్పు చేసి దానిని తెలుగుదేశం పార్టీకి అంటించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళు తుంటే చూసి ఓర్వలేకనే "వైసిపి" నేతలకి ఇలాంటి విమర్శలు చేయడం అలవాటైందన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

## మదనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ.



మదనపల్లి సెప్టెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తిరుమల లడ్డూ కల్తీ వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని మదనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ డిమాండ్ చేశారు. దీనిపై శుక్రవారం ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డూ తయారీకి జంతువుల కొవ్వు వాడింది నిజమని విజిలెన్స్ ప్రాథమికంగా ఇచ్చిన నివేదికలో తేలిందని గుర్తు చేశారు. తిరుమల లడ్డూ తయారీ కోసం గత 50 ఏళ్లుగా కర్ణాటకకు చెందిన కేఎంఎఫ్‌కి చెందిన నందిని నెయ్యిని వాడు తుండగా గత ప్రభుత్వం కేఎంఎఫ్ బదులు తమిళనాడు కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చా రన్నారు. ఎందుకంటే రేటు తక్కువ అన్నారని, తాము ఇచ్చే నెయ్యి తక్కువకే ఇస్తున్నామని, అంత కన్నా తక్కువ రేటుకు ఎవరైనా ఇస్తే తప్పని సరిగా నాణ్యతా లోపం ఉన్నట్టేనని కేఎంఎఫ్ సంస్థ అధ్యక్షుడు బహిరంగ ప్రకటన కూడా చేశారని గుర్తు చేశారు. అందుకు తగ్గట్టుగా గత ప్రభుత్వం తెచ్చిన తమిళనాడు కంపెనీ నెయ్యికి బదులు జంతువుల కొవ్వును సరఫరా చేసిందనే ఆరోపణలు ఉన్నాయంటే గత ప్రభుత్వం కావాలనే తిరుమల లడ్డూని అపవిత్రం చేసే కుట్ర చేశారని స్పష్టంగా తెలుస్తుందని పేర్కొన్నారు.

# 100 రోజులు కూటమి పాలన భేష్

## ఎంపీపీ పెంచలమ్మ
## గ్రామ సర్పంచి సురేష్ బాబు




నెల్లూరు సెప్టెంబర్ 20(తరణం బ్యూరో )సైదాపురం మండలంలోని కలిచేడు గ్రామ పంచాయితీలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం జరిగింది. పరిపాలనలో మొదటి వంద రోజుల్లోనే ప్రజలచే మెప్పు పొంది,సంక్షోభంలోనూ సంక్షేమం అందించిన ఘనత ప్రభుత్వానిది అని కలిచేడు సర్పంచి సురేష్ బాబు, ఎంపీపీ పెంచలమ్మ పేర్కొన్నారు.ఎమ్మెల్యే కురుగొండ్ల రామక్రిష్ణ ఆదేశాల మేరకు పంచాయితీలో ప్రతి ఇంటికి వారు వెళ్ళి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇన్ చార్జి వై.సురేష్ బాబు, బూత్ ఇన్ చార్జి లోకేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు మానవాళి మనుగడకు మూలాధారము






లక్కిరెడ్డిపల్లి : సెప్టెంబర్ 20: తరణం విలేఖరిస్వచ్చత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మద్దిరేవుల, లక్కిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్లు తుమ్మల చంద్రమ్మ, కే. అహల్య, సెక్రటరీ రజనీష్ రెడ్డి సుదర్శన్ రెడ్డి ల ఆధ్వర్యంలో సచివాలయము ఎదుట స్థానిక జడ్పీ హైస్కూల్ నందు మొక్కలునాటారు. ఈ సందర్భంగా సెక్రెటరీ రజనీష్ రెడ్డి సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాల నిమిత్తం మొక్కలు మానవాళికి మూలాధారమైనవని అన్నారు. గ్రామాల్లో ఇంటి పరిస రా ప్రాంతాలలో రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడం వల్ల మంచి గాలితో పాటు వాతావరణం అనుకూలంగా ఉండి ప్రజలకు, జంతు జాలము, పక్షులకు కూడా ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు వారి సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, క్లాత్ మిత్రలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్లు

## అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి , రాష్ట్ర టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి,






కడప సెప్టెంబర్ 20 (తరణం విలేఖరి), కడప నగరంలోని నిరుపేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు ఆకలితో ఉన్నవారికి ఒక వరం లాంటిదని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి ,రాష్ట్ర టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ వద్ద ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవం చేసిన అనంతరం ఆకలితో ఉన్న వారికి భోజనం వడ్డించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల విషయంలో చెప్పిన మాటకు కట్టుబడి అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయడం శుభదాయకమని అని వారు అన్నారు. అర్హులైన వృద్ధులకు 3000 నుంచి 4000 రూపాయలు పింఛను , వికలాంగులకు 3000 నుంచి 6000 వరకు పింఛను పెంచిన ఘనత చంద్రబాబు కు దక్కుతుందన్నారు . నగరంలో పాత బస్టాండ్ వద్ద ,మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద అన్నా క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందన్నారు . పేదవారిని దృష్టిలో ఉంచుకొని నగరంలో పలచోట్ల త్వరలో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసే దిశగా అనుమతులను కోరడం జరిగింది త్వరలో ప్రారంభిస్తామని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పి అన్న క్యాంటీన్ కాంట్రాక్టర్ శ్రీనివాసరాజు, నరేష్ రాజు రాష్ట్ర టిడిపి నేతలు ఎస్ గోవర్ధన్ రెడ్డి ,హరిప్రసాద్ బాబు ,మున్సిపల్ కమిషనర్ ఆనంద్ ,మరియు మున్సిపల్ సిబ్బంది,,నగర టిడిపి నాయకులు బి ఎన్ విజయ్ కుమార్, పుత్తా వెంకటసుబ్బారెడ్డి 44 డివిజన్ ఇంచార్జ్ , బుర్రి రెడ్డయ్య యాదవ్ పాలకొండ దేవస్థానం చైర్మన్ ,బొజ్జ తిరుమలేష్ టిడిపి నాయకులు ,కార్యకర్తలు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# కానగల వెంకట రమణయ్య మదర్ థెరిస్సా సేవా రత్న జాతీయ అవార్డుకు ఎంపిక



నెల్లూరు సెప్టెంబర్ 20(తరణం బ్యూరో )అనంతసాగరం మండలం పాతాళ్లపల్లి గ్రామానికి చెందిన ఆగ్నేష్ మల్టీ పర్పస్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు కానగల వెంకట రమణయ్యకు “ మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు” ఎన్నికైనట్లు గుంటూరు జిల్లాకు చెందిన అమ్మవాడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అల్లడి శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ నెల 29 సెప్టెంబర్ 2024న గుంటూరు బ్రాడీపేట, సిపిఐ (ఎం) ఆఫీస్ నందు ఉదయం 10 గంటలకు అవార్డుల కార్యక్రమం జరుగుతుంది. అమ్మ వాడి చారిటబుల్ ట్రస్ట్ 6వ వార్షికోత్సవం సందర్భంగా విశిష్ట సేవా రత్న పురస్కారాలు మధర్ తెరిస్సా ఉత్తమ సేవ రత్న అవార్డులను ఆయా రంగాలలో నిష్ణాతులైన వారికి, సమాజంలో ఎన్నో సేవలు అందించిన సేవా మూర్తులను ఎన్నిక చేసి వారి సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన స్వచ్ఛంద సేవకులకు “ మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు” లను అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కానగల వెంకట రమణయ్య మాట్లాడుతూ.. నాకు మదర్ థెరిస్సా సేవా రత్న అవార్డు కు ఎన్నిక చేసిన అమ్మ వాడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అల్లడి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా పోలా వెంకటరెడ్డి శత జయంతి వేడుకలు

## కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆకేపాటి




రాజంపేట.సెప్టెంబర్. 20 (తరణం ప్రతినిధి) రాజంపేట పట్టణ మాజీ సర్పంచి ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి తండ్రి పోలా వెంకటరెడ్డి శత జయంతి వేడుకలను శుక్రవారం రాజంపేట పట్టణం ఆర్ఎస్ రోడ్డు లోని కాకతీయ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ నేత్రాలయ కంటి వైద్యశాల, పోలా వారి కాకతీయ విద్యాసంస్థలు సంయుక్తంగా ఏర్పాటుచేసిన పది రోజులపాటు ఉచిత కంటి పొర చికిత్స శిబిరానికి రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా పోలా వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, పోలా వెంకట రమణారెడ్డి, పోలా ధీరజ్ రెడ్డి, సాయి వైభవ్ రెడ్డి లు కుటుంబ సభ్యులతో కలిసి కీర్తి శేషులు పోలా వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మా తండ్రి శత జయంతి సందర్భంగా ఈ ఉచిత కంటి శుక్లాం పొర వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని చెప్పారు. 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కంటి శుక్లాలు, పొరలు ఉన్నవారిని గుర్తించి వారికి 24, 28వ తేదీలలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి అద్దాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. కీర్తిశేషులు పోలా వెంకట రెడ్డి గతంలో రాజంపేట పట్టణ సర్పంచిగా సమితి ప్రెసిడెంట్గా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్గా జూనియర్ కళాశాల చైర్మన్గా పనిచేసే మెరుగైన సేవలు అందించి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.శత జయంతి వేడుకలకు పార్టీలకతీతంగా నాయకులు ప్రముఖులు బంధువులు స్నేహితులు హాజరై ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రెసిడెంట్ చొప్ప ఎల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, వైసిపి నాయకులు విశ్వనాథరెడ్డి, సుబ్బరాజు లతోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు.

# ఖరీఫ్ పంటలకు ఈ క్రాప్ నూరు శాతం నమోదు చేయాలి

## జాయింట్ కలెక్టర్ కార్తిక్



నెల్లూరు సెప్టెంబర్ 20(తరణం బ్యూరో )జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన రైతులందరూ ఈనెల 23వ తేదీలోగా పంటల నమోదు,ఇ.కే.వై.సీ తప్పని సరిగా చేయించు కోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తిక్ తెలియజేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో ఖరీఫ్ పంటలనమోదు మరియు ఈ.కె.వై.సి లనమోదు కార్యక్రమాలపై ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ పంటలకు ఈక్రాప్ నమోదు నూరు శాతం చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు.జిల్లాలో ఈ.కే.వై.సీ. చేయడానికి వ్యవసాయశాఖ అధికారులకురైతులు సహకరించాలని ఆయన కోరారు. రైతులకు ప్రభుత్వం నుండి రాయితీలు పొందడానికి తప్పనిసరిగా పంట నమోదు మరియు ఇ. కె. వై. సి. తప్పని సరిగా చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఈ క్రాప్ బుకింగ్ అనంతరం సెప్టెంబర్ 19 నుండి 24వ తేదీ వరకు గ్రామాల్లో జాబితా లను ప్రచురించి,గ్రామ సభలు నిర్వహించాలన్నారు. రైతుల నుండి గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను సెప్టెంబర్ 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు సోషల్ ఆడిట్ గ్రీవెన్స్ రేడ్రెస్సెల్ నిర్వహించాలని ఆయన చెప్పారు. పంటల నమోదు అనంతరం సెప్టెంబర్ 30 తేదీన రైతు సేవా కేంద్రాల్లో జాబితాలు ప్రచురించాలని ఆయన చెప్పారు. ఈసమావేశంలో జిల్లావ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లాఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా సహకార శాఖ అధికారి గురవప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ముత్తంగిలో బిజెపి బూత్ సభ్యత్వ నమోదు

..గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, సెప్టెంబర్ 20 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని ముత్తంగి గ్రామం 239వ బూతులో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ బసవపురం లక్ష్మీ నరసయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, నర్సింగ్ రావు, రాష్ట్ర నాయకులు దేవేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, సాయి రెడ్డి, వీరా రెడ్డి, జనార్దన్ రెడ్డి, బాబు, రాజు గౌడ్, ముకుంద రెడ్డి, పుణ్యవతి, చంద్రశేఖర్ రెడ్డి, రాజి రెడ్డి, హరి పంతులు, పుష్ప, సాయి ప్రసాద్ రెడ్డి, వీరేందర్, మల్లేష్, రమేష్, ప్రవీణ్ రెడ్డి, విట్టల్ రెడ్డి, బాలరాజు, బాబుల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాందాస్, శివ కుమార్, వివిధ మండల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, భూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# సుఖ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఐ సి టి సి కౌన్సిలర్ రామచందర్



ఖానాపూర్ సెప్టెంబర్ 20(తరణం బ్యూరో ) ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రి వైద్య అధికారుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ లో సుఖ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది హెచ్ఐవి ఎయిడ్స్ సుఖ వ్యాధులతో పాటు టీవీ ఇతరత్ర చర్మ సంబంధ దీర్ఘకాలిక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామచందర్ కోరారు ఎయిడ్స్ హెచ్ఐవి పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు గోప్యంగా చేస్తారని అన్నారు అనారోగ్య భారతదేశంలో నిలవాలంటే స్థానిక ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి అవగాహన కల్పిస్తున్న ఈ కార్యక్రమం ఒకరికి నలుగురు చొప్పున ప్రచారం చేసి విష జ్వరాలు సుఖ వ్యాధులు సోకకుండా ప్రజలకు మేలు చేసిన వారు అవుతారని రామచంద్ర అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు

# మన వంట అంగన్వాడి ఇంట పోషక పాత్ర పోస్టర్ విడుదల



నిర్మల్ సెప్టెంబర్ 20(తరణం బ్యూరో )పోషక పాత్ర-మన వంట అంగన్వాడి ఇంట" కార్యక్రమ పోస్టర్లను నిర్మల్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డీఆర్ డి ఎ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో విధులు నిర్వహించే డిఆర్డిఓ, డిపిఎంఎస్, ఏపీఎంఎస్, సిసిఎస్, బిఓఏలు తమ ఇంటినుంచి పౌష్టికాలతో కూడిన ఆహారాన్ని వండి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు అందించడం,జరుగుతుంది అన్నారు చిన్నారుల్లో పౌష్టికాహార లోపం నిర్మూలనే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, బ్యాంకు అధికారులు, డిఆర్డిఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా సవరణకు రాజకీయ నాయకులు సహకరించాలి

ప్రత్యేక అధికారి జీవరత్నం



ఖానాపూర్ సెప్టెంబర్ 20(తరణం బ్యూరో ) కొత్త ఓటర్ జాబితాతొ పాటు సవరణలకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం ప్రత్యేక అధికారి జీవరత్నం కోరారు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి వారి సలహాన్ని తీసుకున్నారు పట్టణంలోని ప్రతి వార్డుతో సహా మండలంలోని పలు గ్రామపంచాయతీ గ్రామాల్లో ఫోటో జాబితా సవరణ తో పాటు కొత్త ఓటర్లు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు మండల పరిషత్ అధికారి చిక్యా ల రత్నాకర్ రావుకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయానంద్,బి ఆర్ ఎస్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజా గంగన్న బీజేపీ అధ్యక్షులు టేకు ప్రకాష్ టీ జే ఎస్ జిల్లా అధ్యక్షులు తిలక్ రావు సి పి ఐ ఎం ఎల్ జిల్లా అధ్యక్షులు నంది రామయ్య లు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జన శోభాయాత్రలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు.



నిర్మల్ సెప్టెంబర్ 20(తరణం బ్యూరో )నిర్మల్ పట్టణంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు. వివరాల ప్రకారం 16 న మధ్యాహ్నం రెండు గంటల సమయంలో స్థానిక బంగాళపేట ఏరియాలో పట్టణ పోలీసులు బైక్ పెట్రోల్ నిర్వహిస్తుండగా అక్కడ రోడ్డుపై నిలిపి ఉంచిన శివశక్తి యువసేన గణేష్ వాహనమును ముందుకు వెళ్ళమని పోలీసు చెప్పగా వినకుండా వారిని బూతులు తిడుతూ చేతులతో నెట్టేసి వాహనాన్ని వెళ్లకుండా రోడ్డుపై అడ్డంగా కూర్చున్న ఆదుముల్ల వినయ్, రాకేష్ కపిల్ అను వ్యక్తులు పోలీసుల పై దౌర్జన్యంగా ప్రవర్తించారన్నారు పై వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

# గీతంలో నాడీ వ్యవస్థ యొక్క ఆధ్యాత్మికతపై సెమినార్



పఠాన్ చేరు, సెప్టెంబర్ 20 (తరణం ప్రతినిధి):రుద్రంలోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'నాడీ వ్యవస్థ యొక్క ఆధ్యాత్మికత: అధిగమించే రహస్య ఆయుధం' అనే అంశంపై గురువారం వెబినార్ నిర్వహించారు. పంజాబ్ కు చెందిన ఎనర్జీ వెల్ నెస్ పర్పస్ కోచ్ లిప్పీ భల్లా, డాక్టర్ నవీన్ కుమార్ కొట్టాకిలు ఈ వెబినార్ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఒత్తిడిని అధిగమించడం, మానవులు, వ్యవహార సరళిపై నాడీ వ్యవస్థ ప్రభావాలపై వారు మార్గనిర్దేశనం చేశారు. నాడీ వ్యవస్థ చిక్కులను లోతుగా పరిశోధించడం, ఒత్తిడి ప్రతిస్పందనలు, పునరుద్ధరణ ప్రక్రియలు. రెండింటినీ ఎలా నియంత్రిస్తుందో పరిశీలించడం లక్ష్యంగా ఈ వెబినార్ సాగింది. ఇందులో పాల్గొన్నవారు, నాడీ వ్యవస్థ రెండు ప్రధాన విభాగాలు గురించి తెలుసుకున్నారు. మెదడు, వెన్నుపాముతో కూడిన కేంద్రీయ నాడీ వ్యవస్థ (సీఎన్ఎస్), దాని నుంచి సూచనలను అమలుచేసే, అసంకల్పిత శారీరక విధులను నియంత్రించే పరిధీయ నాడీ వ్యవస్థ (పీఎన్ఎస్) అయిన హృదయ స్పందన రేటు, జీర్ణక్రియ వంటి వాటిని గురించి తెలుసుకున్నారు. సానుభూతి నాడీ వ్యవస్థ (ఎస్ఎన్ఎస్),



పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ (పీఎన్ఎస్) పాత్రలను లిప్పీ భల్లా నొక్కి చెబుతూ, ఎస్ఎన్ఎస్ 'పోరాడు లేదా పారిపో' ప్రతిస్పందనను ప్రేరేపిస్తుందని, పీఎన్ఎస్ కోలుకోవడం, సమతుల్యాన్ని ప్రోత్సహిస్తూ 'విశ్రాంతి, జీర్ణం'ను సులభతరం చేస్తుందన్నారు. భావోద్వేగాలు, ఆహారం, ఆలోచనలు, భావాలు నాడీ వ్యవస్థను ఎలా క్లిష్టంగా ప్రభావితం చేస్తాయనే దానిపై లిప్పీ మరింత విశదీకరిస్తూ, 'మీ మనస్సు భావోద్వేగాలను సృష్టించడమే గాక శరీరం ఒత్తిడిని ఎలా నియంత్రిస్తుంది అనే విషయంలో కీలక పాత్ర పోషిస్తుంది' అని చెప్పారు. శ్వాస ప్రాముఖ్యత లిప్పీ వివరిస్తూ, దానిని భౌతిక శరీరాన్ని మాత్రమే కాకుండా మనస్సు, ఆత్మను కూడా నిలబెట్టే ప్రాణాధార శక్తిగా వర్ణించారు. మన శ్వాసను జాగ్రత్తగా చూసుకోవడం బాహ్య ఉద్దీపనలకు మన నాడీ వ్యవస్థ యొక్క ప్రతిచర్యలను గణనీయంగా ప్రభావితం చేస్తుందని ఆమె నొక్కి చెప్పారు. ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపడం, కోసం ధ్యాన మనస్తత్వం, సానుకూల దృక్పథం, విశ్రాంతి పద్ధతులను నేర్చుకోవాలని ఆమె సలహా ఇచ్చారు. ఒత్తిడిని తగ్గించడం ద్వారా మనం మరింత ప్రశాంతంగా జీవించగల మంటూ వెబినార్ ను లిప్పీ భల్లా ముగించారు, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను స్వాగతించగా, కార్యక్రమః సమన్వయకర్త డాక్టర్ గటాడి శ్రీకాంత్ వందన సమర్పణ చేశారు. మధ్య మధ్యలో విద్యార్థులను ప్రశ్నిస్తూ, వారంతా ఈ వెబినార్ లో ఉత్సాహంగా పాల్గొనేలా లిప్పీ భల్లా, డాక్టర్ నరేష్ కుమార్ లు ప్రోత్సహించారు.

# మియాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషిచేస్తా

కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ మియాపూర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి కాలనీ, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీల అసోసియేషన్ సభ్యులు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నీ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా హెచ్ఎంటి, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల విషయమై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కి కాలనీల అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. హెచ్ఎంటి కాలనీ, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో అసంపూర్తిగా మిగిలి పోయిన రోడ్లనిర్మాణం పనులను పూర్తిచేయాలని, మంచినీటి వసతిని మెరుగుపర్చాలని, హెచ్ఎంటి, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీల వాసు లు, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం పనులు చేపట్టాలని కాలనీవాసులు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నీ కోరారు. అనంతరం కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ..మియాపూర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి కాలనీ, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీల అసోసియేషన్ సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని, కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులను, సీసీరోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని, మంజీర మంచినీటి వసతిని మెరుగుపరుస్తామని తెలియజేసారు. దశలవారిగా అన్ని పనులు పూర్తిచేసి కాలనీలో



చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు.ముఖ్యంగా మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండడం జరుగుతుందని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి, శ్రీ లక్ష్మీ నగర్ కాలనీల వాసులు, దేవేందర్ రావు, విరుపాక్షయ, అద్దంకి బాలు చౌదరి, బిఆర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# మాజి మంత్రి కేటీఆర్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన గచ్చిబౌలి మాజీ కార్పొరేటం

.కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే,, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు, నందినగర్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ కార్యక్రమంలో మాధవరం రంగారావు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ నేత, విద్యార్థి నాయకుడు

## శేరిలింగంపల్లి గడ్డ..రవీందర్ యాదవ్ అడ్డ



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అన్నా అంటే నేన్నాను అని స్పందించే హృదయం రవీందర్ యాదవ్ ది. సామాన్య ప్రజల బాగోగుల కోసం ఆహర్నిశలు తపించే పసి మనస్సు ఆయనది. పేదల జీవితాలను మార్చాలన్న తపనతో చిన్న తనం నుంచే రాజకీయాల వైపు అడుగులు వేశారు. తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడారు, విద్యార్థి దశ నుంచే కేసీఆర్ వేసిన బాటలో పయనిస్తూ వచ్చారు. నాటి టీఆర్ఎస్ లోని విద్యార్థి విభగమైన టీ ఆర్ ఎస్వీలో చురుకుగా పాల్గొని తనదైన పాత్రను పోషించారు. తెలంగాణ ఏర్పాటు కోసం ప్రతి పిలుపులో భాగమయ్యారు. శేరిలింగంపల్లిలోనే కాకుండా కేసీఆర్ ఏ పిలుపును ఇస్తే అందులో పాల్గొని విజయవంతం అయ్యేలా చూశారు. తెలంగాణ గొంతుకను విద్యార్థి దశ నుంచే వినిపించే ప్రయత్నం చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా అభివృద్ధి కొరకు ప్రయత్నించారు. ఏ నాడు సొంత అవసరాల కోసం పాకులాడలేదు. గతంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు ఎంత మంది ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకొని నిలబడ్డాను తప్పితే..కష్టాలు వచ్చాయనో, మరేదో ఆశించి పార్టీలు మారిన చరిత్ర అసలే లేదని అంటారు రవీందర్ యాదవ్.కేటీఆర్, హరీష్ రావు లకు ఆత్మీయుడు తెలంగాణలో అతిపెద్ద నియోజవర్గాలలో శేరిలింగంపల్లి ఒక్కటి. అక్కడ భారాసను గెలిపించేందుకు ప్రతి ఎన్నికల్లో పార్టీ కోసం పని చేశానని రవీందర్ యాదవ్ అన్నారు. యువనేత కేటీఆర్, ట్రబుల్ షూటర్ హరీష్ రావు, భారత జాగృతి అధ్యక్షురాలు కవితకు అత్యంత ఆత్మీయుడుగా తనదైన శైలిలో రానిస్తున్న రవీందర్ యాదవ్. అనతి కాలంలోనే రాజకీయాల్లో యువకెరటంలా దూసుకు వస్తున్నారు. ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేసి కేంద్రం ఇబ్బందులు పడుతుంటే పలు సార్లు ఢిల్లీ వెళ్లి తన మద్దతును తెలిపారు. కేటీఆర్ తో పాటు తాను సైతం అంటూ పరితపించారు. సుప్రీం కోర్టులో నాటి పరిస్థితులను తలుచుకొని, ఎన్ని ఇబ్బందులు పెట్టినా చివరకు న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు.అందరి చూపు రవీందర్ యాదవ్ వైపేశేరిలింగంపల్లిలో గతంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పార్టీ టికెట్ ఇస్తే గెలిపించగా అధికారం ఉన్నన్ని రోజులు ఉండి, ప్రభుత్వం మారగానే పార్టీని వదిలేసి వెళ్లిపోయారని రవీందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కాపాడుకు నేందుకు తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రతి కార్య క్రమాన్ని విజయవంతం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరుకు గులాబీ అధినేత కేసీఆర్ పిలుపుతో రాస్తారో కోలు, ధర్నాలు, ఆందోళనలు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. శేరిలింగంపల్లి ప్రజలకు నేనున్నాను అనే భరోసాను ఇవ్వడంలో సక్సెస్ అయ్యారు. ప్రజల సమస్యలపై ప్రజా పోరాటాలు సాగించేందు కు భారాస సిద్ధమంటున్నారు.అనతి కాలంలోనే మంచి వ్యక్తిగా, మచ్చలేని మనిషిగా తనదైన ముద్ర వేసుకున్న రవీందర్ యాదవ్. పార్టీ అవకాశం ఇస్తే ముందుండి కొట్లాడుతానని వెల్లడించారు. భారాసను శేరిలింగంపల్లిలో పటిష్టపరిచేందుకు కేసీఆర్ సూచించిన బాటలో నడుస్తానంటూ ఆనందంగా వెల్లడిస్తున్నారు. టీఆర్ఎస్వీ నుంచి విద్యార్థి నేతగా ఎదిగిన రవీందర్ యాదవ్ కు పార్టీలో కానీ, ప్రజల్లో కానీ మంచి గుర్తింపు ఉంది. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చా రవీందర్ యాదవ్ పేదలకు సేవ చేయాలనే దృక్పదంతో రాజకీయాల్లోకి వచ్చా. చిన్నప్పటి నుంచే రాజకీయాలంటే ఆసక్తి ఉండేది. మొదటి నుంచి కేసీఆర్ తో ఉన్నాం. చివరి వరకు ఉంటాం. అధికారం ఉన్నా, లేకున్నా నేను భారాసతోనే ఉంటాను. కష్టాలు వచ్చాయనో, ఇబ్బందులు ఉన్నాయనో, ప్రలోభాలకు లొంగే మనస్తత్వాలు ఉద్యమకారులవి కావు. అవసరాల కోసం దారులు తొక్కే వారివి తప్పితే. నా లాంటి వ్యక్తులు ఎప్పుడు నమ్మిన సిద్ధాంతం, నమ్మిన వ్యక్తి కోసం నిలబడి కొట్లాడ గలుగుతాం. శేరిలింగంపల్లి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ముందుకు వెళ్తున్నాం. మా అధినేత కేసీఆర్ చూపిన బాటలో నడుస్తాను రవీందర్ యాదవ్ అన్నారు.

## ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినులకు స్పోర్ట్స్ యూనిఫామ్ కొరకు25వేలు ప్రిన్సిపాల్ కు అందజేసిన..కార్పొరేటర్

### మెట్టు కుమార్ యాదవ్



పఠాన్ చేరు, సెప్టెంబర్ 20 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ పఠాన్ చేరు డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులు జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ ఆడుతూ చక్కని ప్రతిభను కనబరుస్తున్న విద్యార్థినులకు స్పోర్ట్స్ యూనిఫామ్ కొరకు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తన వంతు సహాయంగా 25వేల రూపాయలను ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం శనివారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ స్పందన కు 25వేల రూపాయలు అందజేసారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ స్పందన, పిఈటి గౌసుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు నరసింహు లు, స్వామి, వీర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ బందోబస్తు లో పాల్గొన్న నిర్మల్ జిల్లా పోలీసు సిబ్బందికి ప్రశంస పత్రాలు

### : జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల






నిర్మల్ సెప్టెంబర్ 20(తరణం బ్యూరో ) వినాయక నవరాత్రులతో సహా నిమజ్జనం వరకు శాంతి భద్రతల పరిరక్షణలో క్రమశిక్షణతో మెలిగే విజయవంతం చేసిన పోలీసులకు ప్రశంసా పత్రాలను శుక్రవారం నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అందజేశారు భైంసా, ముదోల్, నిర్మల్ పట్టణం, ఖానాపూర్ ప్రాంతాలలో మంచిగా పని చేసిన 128 మంది సిబ్బంది కి ఈ అవకాశం లభించింది ఈనెల 7న ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం అభినందనీయమని అని జిల్లా ఎస్పీ తెలిపారు. గడిచిన 12 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి చేశామన్నారుఅవినాష్ కుమార్ ఏఎస్పి భైంసా మాట్లాడుతూ..అన్ని వర్గాలు ఈ నిమజ్జనం లో గతం లో భైంసా జరిగిన సంఘటనలు చూసి అందరూ భయపడ్డారు అని దానికి విరుద్ధంగా ఈ సారి బందోబస్తు జరగటం హర్షించదగ్గ విషయం అని చెప్పారు.డీఎస్పీ గంగా రెడ్డి మాట్లాడుతూ..నిర్మల్ లో గతం లొ కంటే తొంగరగా పూర్తి కావటానికి ముఖ్య కారణం బ్లూ కోల్ట్ పెట్రోల్ కార్ , స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది యొక్క కృషి అభినందనీయమన్నారు ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది ప్రజలకు మాత్రమే కానీ నేరస్తులకు కాదనిఅన్నారు. కొంతమంది అసాంఘిక కార్యకలాపాలు చేయాలని చూశారు కొంత మంది పోలీసులని దుస్పాషలాడి చేయి చేసుకున్నారు కాబట్టి వాల్ల మీద కేసులు పెట్టటం జరిగిందని అన్నారు ఎస్పి జానకి షర్మిల మాట్లాడుతూగణేష్ నిమజ్జనంలో జిల్లా పోలీసుల పాత్ర అద్భుతంఅన్నారు భైంసా , ముదోల్, ఖానాపూర్, నిర్మల్ పట్టణం లొ గణపతి శోభాయాత్ర నీ పూర్తి చేయటానికి కంటి మీద కునుకు లేకుండా పని చేయటం మాత్రమే అని అన్నారు. వినాయకుణ్ణి ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు బ్లూ కోల్ట్, పెట్రోల్ కార్, ఐటీ, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది యొక్క కృషి అభినందనీయం. రాష్ట్రం మొత్తంతొ పాటు భైంసా లో ఎలా నిమజ్జనం జరుగుతుంది అని సీనియర్ అధికార్లు ఆసక్తి గా చూశారన్నారు అయితే . ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శోభ యాత్ర జరగటం చూసి అభినందించడం జరిగిందని తెలి పారు ఒక నెల ముందునుండి ముందస్తు సమాచారం సేకరిస్తూ పకడ్బందీ బందోబస్తు జరగటం లో జిల్లా పోలీస్ అధికారుల కృషి మరులేనిదన్నారు.ఈ కార్యక్రమం లో ఎస్పి తో పాటు అవినాష్ కుమార్ డిఎస్పీ గంగా రెడ్డి, ఇన్స్పెక్టర్ లు, అర్ ఐ లు, అర్.ఎస్ఐ లు, బ్లూ కోల్ట్, పెట్రోల్ కార్ , ఐటీ, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ పై జిహెచ్ఎంసి అధికారులతోసమీక్ష సమావేశంలో పాల్గొన్న మియాపూర్ కార్పొరేటర్.

### .ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ మియాపూర్ డివిజన్ పరిధిలో గల పలు కాలనీలలో పారిశుద్ధ్య నిర్వహణ సమస్యలు, దోమల నివారణ పై జిహెచ్ఎంసి పారిశుద్ధ నిర్వహణ అధికారులు, ఎంటమాలజీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఉప్పలపాటి శ్రీకాంత్. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ..డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పారిశుద్ధ్య నిర్వాహన లోపాలను గుర్తించి ప్రతి కాలనీలలో, ప్రతి రోజూ అంతర్గత రహదారులను శుభ్రం చేయడంతో పాటు చెత్త ఇతర వ్యర్థాలు పేరుకు పోకుండా వెంటనే తొలగించాలని పారిశుద్ధ్య నిర్వహణ అధికారులను ఆదేశించారు. దోమల నివారణకు సంబంధించి చేపట్టవలసిన ఫాగింగ్, మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని, ప్రజలలో పరిసరాల పరిశుభ్రత పై తగు అవగాహన కల్పించాలని జిహెచ్ఎంసి అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి పరిశుద్ధ నిర్వహణ అధికారులు, ఎస్ఆర్పిలు, కనకరాజు,



మహేష్, ఎంటమాలజీ ఏఈ గణేష్, రాజేష్, బలగౌడ్, ఎస్ఎఫ్ఏ లు, వినయ్, మహేష్, నాగరాజు, అగమ్య, నాగరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గోపనపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించినగచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్.

### .గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గోపనపల్లిలో 50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు. డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ, బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్ని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. నాణ్యతా విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోపనపల్లి



వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు శేఖర్, సురేష్, రంగస్వామి, మురుగ, రాజు, పల్లపు చంద్రమౌళి, ప్రసాద్, శ్రీను, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరక్షత, ఆరోగ్య అభివృద్ధికిబాల శక్తి ఉపయోగం కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ సెప్టెంబర్ 20(తరణం బ్యూరో)బాలశక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలనినిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం పట్టణంలోని కస్బా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బాలశక్తి కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, ఆరోగ్య, నైపుణ్య అభివృద్ధి కి బాలశక్తి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 52 ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో చదువుతున్న 6 నుండి 12 తరగతుల విద్యార్థులకు ఆరోగ్యం, ఆర్థిక అక్షరాస్యత, క్షేత్ర పర్యటన అనుభవాలు, నైపుణ్య అభివృద్ధి, సాధికారత వంటి అంశాలపై అవగాహన కల్పించడం బాలశక్తి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులకు వివిధ విభాగాలలో నైపుణ్యాలను, నిత్యజీవితంలోని రోజువారి కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు బ్యాంకింగ్ విభాగంలో అందించు వివిధ రకాల సేవలు, సైబర్ నేరాల పట్ల అవగాహన, గ్రామ, మండల స్థాయిలో పౌర సేవలకు సంబంధించి అంశాలను వివరించడం, జిల్లా కలెక్టర్ కార్యాలయాల సందర్శన, పోస్ట్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ, మండల కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మీసేవ, అంగన్వాడీ కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, ప్రాజెక్టులు, వ్యవసాయ పరిశోధన క్షేత్రాలకు క్షేత్ర స్థాయిలో తీసుకువెళ్లి పలు సేవల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ తయారుచేసి, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, పౌష్టికాహారం, వ్యాధులు, ఒత్తిడిని జయించుట, స్వీయ రక్షణ వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలల పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామీణ మండల స్థాయి అధికారులు, ఎన్జీవోలు, ఆశా కార్యకర్తలు, మహిళా స్వయం సంఘాలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాలశక్తి కార్యక్రమం రాష్ట్రంలోనే మొదటగా నిర్మల్ జిల్లాలో ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్యం, ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకు సేవల నిర్వహణ, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. వివిధ అంశాలలో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.అనంతరం దిలవార్ పూర్ కేజీబీవీ పాఠశాలలో బాలశక్తి ప్రారంభోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, కలెక్టర్ లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాచారచన, పెయింటింగ్ పోటలలో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమాలలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్, తాహసిల్దార్ స్వాతి, ఎంఈఓ శంకర్, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

21.09_Thur-Tharanam 1-8.qxd 9/20/2024 6:17 PM Page 7



# ఎమ్మెల్యేను కలిసిన ఎఫ్ ఆర్ టి ఐ బృందం



కడప సెప్టెంబర్ 20 (తరణం క్రైమ్ రిపోర్టర్) ఎఫ్ ఆర్ టి ఐ జిల్లా మిత్రబృందం కలిసి కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి కలవడం జరిగింది.జిల్లాలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను త్వరగా పరిష్కరించాలని, జిల్లాలో ఉన్నటువంటి అధికారులకు, ఎఫ్ ఆర్ టి ఐ మిత్రులు కోరిన సమాచారాన్ని అడిగినప్పుడు త్వరగా సమాధానం చెప్పేటట్టు అధికారులకు ఎమ్మెల్యే తనుసూచనలు ఇవ్వమని సూచించారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగింది.జిల్లా అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొదటగా జిల్లాలో ఉన్నటువంటి అన్ని మండలాలకు ఇన్చార్జిలనునియమించుకోవడం,ఎఫ్ ఆర్ టి ఐ మరియు మానవ హక్కుల సంఘం గురించి అవగాహన కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్లడం,సభ్యత్వాలను త్వరగా పూర్తి చేయడం, ప్రజల యొక్క సమస్యలనుసానుకూలంగా స్పందించి వాటిని తక్షణం పరిష్కరించేలా చూడడం.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ,, కార్యదర్శి కరీముల్లా , జిల్లా ఉపాధ్యక్షులు రాజు, బద్వేల్ రెవెన్యూ డివిజన్ ఇంచార్జ్ రమణారెడ్డి మోహన్ , వెంకటసుబ్బయ్య , శ్రీనివాస్ రాజు , గోవర్ధన్ రెడ్డి, విజయ్ కుమార్ బాల ఇతర ముఖ్యమైన సభ్యులు పాల్గొన్నారు

# విద్యుత్ బిల్లుల చెల్లింపులలో గందరగోళం వీడాలి

### -ఈజీ ఆన్ లైన్ డిజిటల్ సేవల్ని అందించండి.
### -ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్.



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -20-(తరణం విలేఖరి)-గ్రామీణ నిరక్షరాశులు సైతం విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించే విధంగా ఈజీ ఆన్ లైన్ విధానాన్ని ప్రజలకు అందించాలని, చిక్కుముళ్ళలాంటి ఏవేవో లింకుల ద్వారా ప్రజలను గందరగోళానికి గురిచేయొద్దని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ కోరారు. శుక్రవారం విద్యుత్ భవన్ లోని సీనియర్ అసిస్టెంట్ మధు కుమార్ ను నగర కమిటీ సభ్యులు విజయ్ కుమార్ తో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత కొంతకాలం నుండి విద్యుత్ బిల్లుల చెల్లింపులు సక్రమంగా చెల్లించలేకున్నారని, దాని కారణం చేత విద్యుత్ వినియోగించిన చెల్లింపుల కంటే అపరాధ రుసుముల పేరుతో అధికంగా వసూలు చేస్తున్నారని, దీనికంతటికీ కారణం విద్యుత్ బిల్లుల చెల్లింపులు గందరగోళంగా ఉండటమేనని ఆయన అన్నారు. ఇంకా ఏమన్నారంటే, ఎక్కడైనా షాపింగ్ చేసినప్పుడు వారిచ్చే బిల్లుపైనే క్యూఆర్ కోడ్ ఉంటుందని,క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తీసుకురావాలని,లేదా విద్యుత్ బిల్లుల చెల్లింపులుకోరు బిల్లుపైనే ఏదైనా బ్యాంకు అకౌంట్ నెంబర్ ఇవ్వాలని, దానిద్వారా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లిస్తూ విద్యుత్ సంస్థను లాభాల బాటలో ఉంచుతారని ఆయన తెలిపారు.మధు కుమార్ మాట్లాడుతూ, మీరు వివరించిన ఈ సమస్య నూరుశాతం నిజమేనని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఇదే తంతు జరుగుతున్నదని మా పై అధికారులకు ఈ సమస్యను వివరిస్తామని రానున్న ఒకటి రెండు నెలల్లో సులభతరమైన చెల్లింపులను అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన వివరించారు.

# తెదేపా పార్టీ తీర్థం పుచ్చుకున్న సర్పంచ్ మైనుద్దీన్

### పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి



రాజంపేట/నందలూరు. సెప్టెంబర్. 20 (తరణం ప్రతినిధి) నందలూరు మండలం టంగుటూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మైనుద్దీన్ మరియు వారి అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ లో చేరిన వారికి మేడా విశేఖర్ రెడ్డి కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరిన టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ఆశయాలు మెచ్చి తెదేపా పార్టీలో చేరాను అని, అలాగే టంగుటూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 100 రోజుల పరిపాలన, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.4 వేలకు పింఛన్ పెంచుతామనే హామీని నిలబెట్టుకున్నారు అని,అలాగే వాలంటీర్లు లేకపోయినప్పటికీ ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లను ఇళ్ల వద్దే అందజేస్తున్నారన్నారు.ఒకవేళ ఒకటో తేదీ సెలవు దినమైతే, ముందే రోజే పంపిణీ చేసేలా ఉత్తర్వులు ఇవ్వడం విశేషం అన్నారు. పింఛన్ దారుల మనసు చంద్రబాబు సర్కార్ చూరగొందనడంలో ఎలాంటి సందేహం లేదని,అలాగే మెగా డీఎస్సీని నిర్వహిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూడా నిలబెట్టుకునే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.16 వేల పోస్టులతో మెగా డీఎస్సీ విడుదలైంది అని,అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి రైతులకు భూములపై భయాన్ని పోగొట్టారని తెలిపారు. ఇలా చెప్పుకుంటూ పోతే 100 రోజులు పరిపాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుఅమలు చేయడం జరిగిందన్నారు. ఇవన్నీ మెచ్చుకొని యువత తెలుగుదేశం పార్టీ వైపుకు మొగ్గు చూపుతున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భువన బోయిన లక్ష్మీ నరసయ్య,టంగుటూరు ఎంపీటీసీ పెంచలయ్య,తెదేపా పార్టీ మహిళా అధ్యక్షురాలు షర్మిల, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొండయ్య , లేబాక సర్పంచ్ నరసయ్య, హరి, మదన మోహన పురం సర్పంచ్ యానాది, ఆడపూరు బాబురాజు, కుంపునిపురం చంద్రశేఖర్, నందిమాపల్లె వెంకటసుబ్బారెడ్డి, ఎలమ రాజు పల్లి శ్రీనివాసులు రెడ్డి, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు, చుక్కా కొండయ్య, వెంకటేష్, వెంకటరత్నం, తోటా కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

### సబ్ కలెక్టర్ నైదియాదేవి




రాజంపేట. సెప్టెంబర్.20 (తరణం ప్రతినిధి) ప్రభుత్వం నిర్వహిస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులందరూ చక్కగా సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవి తెలిపారు. శుక్రవారం రాజంపేట పాలిటెక్నిక్ కళాశాలలో ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలప్మెంట్, సిడా ప్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నైదియాదేవి మాట్లాడుతూ జాబ్ మేళాకు మహిళలు ఎక్కువగా హాజరం కావడం ఆనందంగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని వివరించారు. జాబ్ మేళాలో ఎంపిక చేసిన యువతీ యువకులకు వారం రోజుల్లో వారి అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కావున యువతీ యువకులు అందరూ ప్రభుత్వం నిర్వహించే జాబ్ మేళాను చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాబ్ మేళా జిల్లా మేనేజర్ వేణుమాధవ్ మాట్లాడుతూ ప్రతినెల ఒక నియోజకవర్గంలో ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి 10 కంపెనీలు హాజరు కాగా 500 మంది యువతీ యువకులు హాజరై ఉద్యోగాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. వీరందరికీ కంపెనీల వారు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి వారం రోజుల్లో వారి అర్హతను బట్టి ఉద్యోగాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ హరికృష్ణ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్, రాజంపేట ఏపిఎం మదన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ విద్యార్థుల కు స్కాలర్షిప్ లు

### కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్.

మదనపల్లి సెప్టెంబర్ 20, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల నందు ఏం.సి.ఏ మొదటి సంవత్సరము చదువుతున్న 5 మంది విద్యార్థులకు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ పరివర్తన్ యొక్క ఈసీయస్యస్ ప్రోగ్రామ్ (మెరిట్-కమ్-నీడ్ బేస్డ్) స్కాలర్షిప్ లు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు విద్యార్థుల మెరిట్ ను దృష్టిలో ఉంచుకొని ఈ స్కాలర్షిప్ లు అందజేసి నట్లు ఆయన పేర్కొన్నారు. దొడ్ల దీప్తి, నాదెండ్ల గిరి, ఏర్వ వెంకట తరుణ్, బి సహిత మరియు కంసల సంధ్యా రాణి లు స్కాలర్షిప్ లు పొందిన విద్యార్థులలో ఉన్నారని, వీరికి ఒక్కక్కరికి 35వేల రూపాయలు చెప్పున స్కాలర్షిప్ అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ స్కాలర్షిప్లు అందు కున్న విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరియు మెరిట్ యు




ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మౌలాలి లు అభినందించారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఆసుపత్రిలో బయో మెడికల్ వ్యర్థాలను సేకరణకు ప్రైవేటు ఏజెన్సీ ఏర్పాటు చేయాలి..
### కలెక్టర్ ఆనంద్

నెల్లూరు సెప్టెంబర్ 20(తరణం బ్యూరో )రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధికి వైద్యులు, అధికారులు అందరూ సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచించారు. శుక్రవారం నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆనం చెంచు సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైద్యులు, అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి అభివృద్ధికి చేపట్టాల్సిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మౌలిక వసతులు, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఆస్పత్రిలో బయో మెడికల్ వ్యర్థాల సేకరణకు ప్రైవేట్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని, నెల్లూరు మున్సిపాలిటీ వారు సేకరించే సాధారణ చెత్తతో ఈ బయో వ్యర్థాలు కలవకుండా చూడాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా బయో వ్యర్థాలు సాధారణ కాలువల్లో వదలకూడదని, ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. అలాగే ఆస్పత్రిలోని ఎస్ టి పి ప్లాంటును వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కేసుల సంఖ్యను మరింత మెరుగుపరచాలని, ప్రస్తుతం 60 శాతం మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారని, దీనిని నూరు శాతానికి పెంచేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్యులకు సూచించారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి క్లైములు మంజూరయ్యేలా చూడాలన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆస్పత్రికి మంజూరైన నగదుతో ఆస్పత్రిలో అత్యవసర అవసరాలకు వినియోగించాలని సూచించారు. ఆస్పత్రిలో అవసరమైన మౌలిక వసతులు, మెడికల్ ఎక్విప్మెంట్ కోసం ఏపీఎంఐడిసి ద్వారా ఎస్టిమేషన్లు తయారుచేసి పంపాలని సూచించారు.ఐసిఐసి బ్యాంక్ వారు సి ఎస్ ఆర్





నిధుల ద్వారా సమకూర్చిన బ్లడ్ కాంపోనెంట్ సపరేటర్ యూనిట్ను కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. 25 లక్షలు విలువైన బ్లడ్ కాంపోనెంట్ సపరేటర్ (సెంట్రిఫ్యూజ్) ఎక్విప్మెంట్ ను ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు కు అందజేయడం పట్ల ఐసిఐసి బ్యాంకు వారిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ బ్యాంక్ ప్రతినిధులు హరీష్, రాంజీ, విజయ్ కుమార్ పాల్గొన్నారు. నెల్లూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలకు విచ్చేసిన కలెక్టర్ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తొలుత బ్లడ్ బ్యాంకు ను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఓపి కౌంటర్ ను పరిశీలించి రోగులకు అందిస్తున్న ఓపీ స్లిప్పులను, డేటా ఎంట్రీ ని దగ్గరుండి పరిశీలించారు. అనంతరం ఆర్థోపెడిక్ విభాగాన్ని, ఆర్థోపెడిక్ పురుషుల, మహిళల వార్డులను పరిశీలించారు. డయాలసిస్ సెంటర్ ను పరిశీలించారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. వైద్య సేవలో ఏమైనా లోపం ఉందా, వైద్యులు సక్రమంగా చూస్తున్నారా, ఆస్పత్రిలో చేరిన తర్వాత మీకు ఆరోగ్యం ఎలా ఉంది అని వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటెండెంట్ సిద్ధా నాయక్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళారాణి, జిల్లా వైద్యాధికారి పెంచలయ్య, డిప్యూటీ సూపరింటెండెంట్ బాషా, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, ఏపీ ఎంఎస్ఐడిసి ఈఈ సుధాకర్ గౌడ్, పలువురు వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఈనెల 27 న "ఏచూరి" "సంస్మరణసభ"ను జయప్రదం చేయండి.

### -సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.

కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -20-(తరణం విలేఖరి)-సెప్టెంబర్ 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు కడప స్థానిక "ప్రెస్ క్లబ్" నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) కడపజిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయు సి.పి.ఎం. అఖిల భారత ప్రధాన కార్యదర్శి "సీతారాం ఏచూరి సమస్మరణ సభ"కు జిల్లాలోని ప్రముఖులందరూ వచ్చి జయప్రదం చేయవలసిందిగా సి.పి.ఎం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన "ప్రెస్ మీట్" లో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ఆహ్వానించారు.కడప జిల్లాలో కామ్రేడ్ సీతారాం ఏచూరితో పరిచయం ఉన్న జె.ఎన్.యు. విద్యార్థులు పలు రంగాల్లో స్థిరపడ్డ వారు, పార్లమెంట్లో జిల్లా ఎం.పీ.లుగా గెలిచి ఏచూరితో పరిచయం ఉన్నవారు, ఏచూరి గురించి తెలిసిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వామపక్షాల నాయకులు ఉన్నారని, వారందరూ ఈ సంస్మరణ సభకు హాజరవుతారన్నారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా సి.పి.ఎం. కేంద్ర కమిటీ సభ్యులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎం.ఏ. గఫూర్ సైతం హాజరవుతున్నారని తెలిపారు. ఏచూరి సి.పి.ఎం. ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడం మాత్రమేకాదు, భారత రాజ్యాంగ పీఠికలోని అంశాలకు రక్షకుడిగా తన జీవితాన్ని ధారపోశారన్నారు, ఆయన లౌకిక ప్రజాస్వామ్య భారతాన్ని ఆశించారు. సామ్యవాద దృష్టితో పాలన జరగాలని అభిలషించారు. భారత ప్రజాస్వామ్యంలో ఇప్పుడు ఆయన లేని లోటు పెద్దశూన్యం అని అన్నారు. విలువలుకోసం నిబద్ధతతో ఆయన సాగించిన నడక ఎందరికో దారి చూపించిందన్నారు. దేశ భవితకోసం ఆయన వెల్లడించిన ఆలోచనలని వ్యతిరేకించడానికి ప్రత్యర్థి పార్టీలు కూడా సాహసించ లేదన్నారు. చివరకు ఆయన శరీరాన్ని కూడా వైద్య విద్యకోసం ఢిల్లీ ఎయిమ్స్ కు అప్పగించారని కొనియాడారు. జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం చాన్స్ లర్ పదవికి రాజీనామా చేయాలని ఇందిరా గాంధీనే నిలదీసిన విద్యార్థి నాయకుడు ఏచూరన్నారు. జె ఎన్ యు ఎన్నికల్లో ఇందిర పెద్దకోడలు మేనకా గాంధీనే ఓడించి ఆయన హ్యాండ్రిక్ విజయం సాధించారన్నారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాన్ని మూసేస్తే ఆయన నాయకత్వంలో 40 రోజులు విశ్వవిద్యాలయాన్ని విజయవంతంగా నడపగలిగారు. విశ్వవిద్యాలయం పనిచేస్తోంది వి.సి.నాగ చౌదరి సమ్మెలో ఉన్నారు అని బోర్డు పెట్టారు. అందుకే ఆయన విద్యార్థి ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలబడ్డారన్నారు. అక్కడ నుంచి జాతీయ రాజకీయాల్లో నిటారుగా ప్రాపంచిక వామపక్ష మహావృక్షంగా ఎదిగారని కొనియాడారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ కోసం, 2004 - 2009 లో యూపీఏ కూటమి కోసం, 2023 లో ఇండియా కూటమి కోసం, ఆయన చేసిన కృషి భారత సంకీర్ణ రాజకీయాల చరిత్రలో అపురూప ఘట్టం అని గుర్తు చేశారు. కామన్ మినిమం ప్రోగ్రాం అమల్లోకి రావడంలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. దేశంలోని ఎందరో పేదల జీవితాలకు "ఉపాధి హామీ పథకం" రూపంలో గిన్నెలో అన్నం అయ్యారన్నారు. ఆయన ఆలోచనలు ఎన్నో చట్టాలుగా రూపొందాయి అన్నారు. సీతారాం ఏచూరి జీవిత కాలం ప్రత్యర్థి బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో "దారి దీపం"తో పోల్చి కొనియాడారు అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీ.ఎం.లు మమతా బెనర్జీ, నారా చంద్రబాబు నాయుడు, ఎం.కె . స్టాలిన్, పినరై విజయ్ తదితరులు ఎందరో నాయకులు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారని ఆయన గురించి ఒక అరపూట కడపజిల్లాలోని ప్రముఖులంతా వచ్చికూర్చుని ఆయన ఆశయాల సాధనకు మాట్లాడుకోవడానికి ఈ సమస్మరణ సభ ఒక వేదికగా అందరూ భావించాలని, రావాలని సంస్మరణ సభ జయప్రద చేయాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ లో సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.రామ్మోహన్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసులు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, డి.వై.ఎఫ్.ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తా

### కలెక్టర్ లోతేటి శివశంకర్
### నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం
### ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి





కమలాపురం , సెప్టెంబర్ 20(తరణం విలేఖరి)కమలాపురంనియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని జిల్లా కలెక్టర్ లోతటి శివశంకర్ తెలిపారు. ముందుగా తల్లి పేరుతో కలెక్టర్ మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ శుక్రవారం పొడదుర్తి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే అనే కార్యక్రమములో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మరియు ఎమ్మెల్యే పు త్తా కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో వున్న కూడా, ఒక వైపు అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండు కళ్ళలాగా చూస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతోంది అని తెలిపారు. ఈ కమలాపురం ప్రాంతానికి యువకుడైన కృష్ణ చైతన్య రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారని అనునిత్యం కమలాపురం అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు కమలాపురం నియోజకవర్గంలోని కొప్పర్తి ఇండస్ట్రీ కారిడార్ అభివృద్ధికి చంద్రబాబు నాయుడు సహకారముతో సెంట్రల్ గవర్నమెంట్ 2 వేల కోట్లు కేటాయించడం కడప జిల్లా అభివృద్ధికి పునాది అని తెలియజేశారు. కడప జిల్లా పరిధిలో ప్రభుత్వ ఆధ్వర్యములో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి విజ్ఞప్తి మేరకు పోడదుర్తి గ్రామ పంచాయతీకి రోడ్ల డ్రైనేజీ నిర్మాణం కోసం 5 లక్షలు కేటాయించిన ఆయన తెలిపారు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చెయ్యడం ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు . ఎన్నికలకు సమయంలో చెప్పిన విధంగాపింఛన్లు ఒకేసారి రూ. 1000 పెంచి రూ. 4000 ఇవ్వడం ఒక్కటైతే మొదటి నెల ఒక్కొక్కరికి రూ. 7000 లు చొప్పున, ఒకే రోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ. 4,408 కోట్లు పంపిణీ చెయ్యడం దేశంలోనే తిరుగులేని చరిత్ర గా నిలిచిపోతుందన్నారు. ప్రతి నెల ఒక్కటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం తోపాటు పింఛన్ పంపిణీ కార్యక్రమం కూడా చేపడుతున్నామన్నారు గతంలో ఒకటవ తేదీ సెలవు వస్తే మరుసటి రోజు పంపిణీ చేసే వారిని చంద్రబాబు నాయుడు అలా కాకుండా 31వ తేదీ పెన్షన్ పంపిణీ చేసే విధంగా కృషి చేస్తున్నారన్నారు .పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు అని తెలిపారు. విజయవాడ నగరం వరదలలో విలవిలలాడుతున్నప్పుడు, 10 రోజుల పాటు బస్సులో వుండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రి లాగా ప్రజలను కాపాడుకున్నారు చంద్రబాబు అని తెలియజేశారు. చెప్పిన మాట ప్రకారం 100 రోజుల్లోనే పనులు చేపట్టామని గర్వంగా చెప్పుకునేందుకు మీ వద్దకు వచ్చామన్నారు నియోజకవర్గంలోని ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని ఆ మేరకే కొప్పర్తి పారిశ్రామిక వాడను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా 2000 కోట్ల రూపాయలు నిధులను కేటాయించిందని తెలిపారు రైతులకు గుదిబండగా తయారైన గ్లాండ్ టైటిలింగ్ యాక్ట్ ను కూడా రద్దు చేశామని చంద్రబాబు నాయుడు మొదటి చేసిన పని అదేనని తెలిపారు ఇప్పుడు భూమి పాస్ బుక్కుల మీద ఎవరి ఫోటో లేకుండా రాజముద్రత వస్తాయని మీ భూమికి మీరే యజమానిగా ఉంటారని ఆయన తెలిపారు పోలవరం ప్రాజెక్టును 72% చంద్రబాబు నాయుడు పూర్తి చేస్తే గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రెండు శాతం కూడా పూర్తి చేయలేదని ఆయన ఎదవ చేశారు డ్వాక్రా మహిళలకు వడ్డీ లేకుండా ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు రుణాలు ఇచ్చేందుకు ప్రణాళికలో సిద్ధం చేస్తున్నారన్నారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలానికి 25 నుంచి 30 వరకు మినీ గోకుల నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నారన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా అధికారులు అభివృద్ధికి ముందున్నారని వీరి సహకారంతో కమలాపూర్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామన్నారు విజన్ 20-20 లాగానే విజన్ 2047 తో చంద్రబాబు నాయుడు ముందుకెళుతున్నారన్నారు జి ఎన్ ఎస్ ఎస్ కాలవ నుంచి పాపాగ్ని నదికి నీరు తెచ్చేందుకు పన్ను కూడా ప్రారంభించామన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివరామిరెడ్డి ఎంపీడీవో జ్యోతి మండల అధికారులు సర్పంచ్ ప్రతాప్ రెడ్డి టిడిపి నాయకులు ఖాదర్బాషా దివాకర్ రెడ్డి కంకర సుబ్బారెడ్డి సుధాకర్ రెడ్డి రామిరెడ్డి చిన్న సుబ్బారెడ్డి లేటపల్లి జనార్దన్ రెడ్డి.బాలకృష్ణ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ పాన్ ఇండియా ప్రచారం 2024

### జైళ్లలో ఉన్న బాల నేరస్తులకు తగు న్యాయ సహాయం అందించడం ఈ ప్రచార ముఖ్య ఉద్దేశం
### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీదేవి




కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ కడప, సెప్టెంబర్ 20 ( తరణం ప్రతినిధి) జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీదేవి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ పులివెందుల సబ్ జైలును విజిట్ చేసి రెండవ పాన్ ఇండియా ప్రచారం 2024 ను నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండవ పాన్ ఇండియా ప్రచారం 2024 లో భాగంగా జైళ్లలో ఉన్న బాల నేరస్తులను గుర్తించడం వారికి తగు న్యాయ సహాయం అందించడం ఈ ప్రచార ముఖ్య ఉద్దేశము అని అన్నారు. రెండవ పాన్ ఇండియా ప్రచారం -2024 కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కడప, ప్రొద్దుటూరు, రాయచోటి, రాజంపేట, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల, కమలాపురం జైలుల నందు నిర్వహిస్తున్నాము అని అన్నారు. దీనికి సంబంధించిన వివరాలను బ్యానర్ల రూపంలో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నందు, రైల్వే స్టేషన్ నందు, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసు నందు, లీగల్ ఎయిడ్ క్లినిక్ల నందు, జైలుల నందు, బార్ అసోసియేషన్ హాల్ ల నందు, కోర్టుల నందు మొదలగు ప్రాంతాలలో ప్రదర్శించారు. ప్యానల్ న్యాయవాదులు పారా లీగల్ వాలంటరీలచే కరపత్రాలను పంచారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని, మండల న్యాయ సేవ సమితులను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సూపరింటెన్డెంట్, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

### మండల స్పెషల్ ఆఫీసర్ జయసింహ

సిద్ధవటం సెప్టెంబర్20(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మాధవరం మేజర్ గ్రామ సచివాలయం-2 నందు శుక్రవారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం100 రోజుల పరిపాలనపై రాష్ట్ర ప్రభుత్వం అమలు పరిచిన సంక్షేమ పథకాలపై వివరించారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జయసింహ మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీవిద్య గ్రామ సర్పంచ్ జానకిరామయ్య ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మునిశేఖర్ రాజు తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు తెలుగు యువత పార్లమెంటు ఉపాధ్యక్షులు జింక శివ పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ వీఆర్వో గౌస్, రజిని సచివాలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం 100 రోజుల పరిపాలన పై ప్రజలు మెచ్చిన కొన్ని కార్యక్రమాలపై తెలియపరచడానికి ఈ కార్యక్రమం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు మంజూరు చేస్తున్నారని గత ప్రభుత్వంలో జీతాల కోసం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదురుచూస్తూ ఉన్నారని ఈ ప్రభుత్వంలో అలాంటివి ఏమీ లేదని పెన్షన్ పెంపు కార్యక్రమం ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటగా 7000 రూపాయలు అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి అందించడం జరిగిందని ప్రజలకు రైతులకు నిద్ర లేకుండా వేసిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం విజయవాడ నగరంలో వరదలతో విలవిలలాడుతున్నప్పుడు 10 రోజుల్లో పాటు బస్సులో ఉండి నిద్రాహారాలు మాని ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక తండ్రిలా వారికి ఆదుకున్నారని మండల స్పెషల్ ఆఫీసర్ జయసింహ తెలియజేశారు అలాగే బంగారు పేటలో పలు గృహాలకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై కరపత్రాలు అందించారు గ్రామ సర్పంచ్ జానకిరామయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలో అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి పై




ప్రశంసలు వర్షం కురిపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 100 రోజుల పరిపాలనలో ఒక టైం పెట్టుకొని చెప్పిన వాగ్దానాలు అన్ని అమలుపరిచారని పెన్షన్ పెంపు పై తీసుకున్న నిర్ణయం చాలా సంతోషకరమని ఇంకా ప్రజలకు మెరుగైన పాలన అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ రంగంలో కొత్తగా వచ్చిన ఆయన పంచాయతీరాజ్ వ్యవస్థను చక్కదిద్దడంలో ఆయనకు సాటి ఎవరూ రారని పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే ఒక పవన్ కళ్యాణ్ కి సాధ్యమని ఆయన అన్నారు100 రోజుల పరిపాలనలో రాష్ట్రాన్ని పరిపాలించే అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన పై ప్రజల హర్ష వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు గ్రామపంచాయతీలో విద్యుత్ దీపాలపై త్వరలో సమస్య పరిష్కారం చేస్తామని ఇప్పుడిప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు ముస్లిం మైనారిటీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ మా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర పరిస్థితి ఆర్థిక లోటున్న కూడా చెప్పిన వాగ్దానాలు అమలు చేస్తున్నారు అని మా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ప్రజల సమస్యలపై ఎప్పుడూ ముందుంటారని రాష్ట్రంలో విజయవాడలో వచ్చిన వరదల్లో మా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం 100 రోజులు పరిపాలన ప్రజల్లో విశేష స్పందన ఉందని అన్నారు

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే చంద్రబాబు లక్ష్యం

### రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి




రాజంపేట. సెప్టెంబర్.20 తరణం ప్రతినిధి) అరాచక పాలనతొలగిపోయి అభివృద్ధి సంక్షేమ పాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆవిర్భవించి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమానికి ప్రజలందరికీ సంక్షేమం అందించే విషయంలో "వంద"నాలు తెలియజేస్తున్నామని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందునియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలన అంటే ప్రజలపై భారాలు మోపకుండా వారికి సంక్షేమ అందజేస్తూ ప్రతి కుటుంబం యొక్క బాధ్యతను ప్రభుత్వ బాధ్యతగా తీసుకొని పాలన చేయడమేనని, ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో అలాంటి పాలనే కొనసాగుతుందని భవిష్యత్తులో కూడా ఆంధ్ర రాష్ట్రం ప్రపంచపటంలో నిలవబోతుందని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమాలు అందజేస్తూ,ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మహిళలకు పెద్దపీట వేస్తూ అన్ని విధాల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా 100 రోజుల పాలనలో ప్రణాళికలు సిద్ధం చేశామని అతి త్వరలోనే ఆంధ్రప్రదేశ్ లో మొదలయ్యే సంక్షేమ ఫలితాలను దేశం మొత్తం అనుసరించేలా పాలన ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,సిద్ధవటం,వీరబల్లి, మండల పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, భానుగోపాల్ రాజు, బిజెపి నాయకులు చమర్తి మహేష్ రాజు,వినోద్ కుమార్ రాజు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సమ్మెట శివప్రసాద్ మాజీ జడ్పిటిసి చలమయ్య యాదవ్,మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు,భాకరాపేట సర్పంచ్ ప్రతాప్, భాకరాపేట ఎంపీటీసీ శ్రీనివాసులు నాయుడు,వీరబల్లి అమరేశ్వర రాజు,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,జీ.వీ సుబ్బరాజు,నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్ర బాబుది మంచి ప్రభుత్వం కాదు

### ఇది ముంచే ప్రభుత్వం.డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,

కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి.కమలాపురం, వేంపల్లి. సెప్టెంబర్ 20(తరణం విలేఖరి)చంద్ర బాబు నేతృత్వం లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి 100 రోజులు అయింది.తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని ముఖ్య మంత్రి,టిడిపి,జనసేన,బిజెపి నాయకులు సొంత డబ్బా వాయించుకోవడం హాస్యాస్పదం.వాస్తవంగా చెప్పాలంటే ఇది మంచి ప్రభుత్వం కాదు.ముంచే ప్రభుత్వం.గత ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారం లోకి వచ్చేందుకు సూపర్ 6 హామీలు ప్రధాన కారణం.అధికారం లోకి వచ్చి 100 రోజులయింది.సూపర్ 6 హామీలలో సామాజిక ఫించన్లు పంపిణీ తప్ప మిగతా 5 హామీలు అమలు కావడం లేదు.యువతకు సంబంధించి నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి అమలు కావడం లేదు.విద్యార్థులకు సంబంధించి తల్లికి వందనం పథకం క్రింద స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు అమలుకావడం లేదు. రైతులకు సంబంధించి అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతి రైతు కు ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అమలు కావడం లేదు మహిళలకు సంబంధించి ప్రతి మహిళకు నెలకు రూ1500 (19 నుంచి 59 సంవత్సరాల లోపు),ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు,ఉచిత బస్సు ప్రయాణం అమలు కాలేదు.బిసి,యస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే ఫించన్ అమలుకు నోచుకోలేదురైతులను,యువతను,విద్యార్థులను,మహిళలను,బిసి,యస్సీ,ఎస్టీ,ముస్లిం లను నమ్మించి మోసగించిన ప్రభుత్వాన్ని మంచి ప్రభుత్వం అని అంటారా,ప్రభుత్వ ఉచిత ఇసుక విధానం తుస్సుమంది.నేతిబీర కాయలో నెయ్యి వుండదు,చంద్ర బాబు ప్రభుత్వం ఉచిత ఇసుక విధానంలో ఉచితం వుండదు.అటు ఇసుక అందుబాటులో లేదు.ఇటు ధర ఆకాశాన్ని అంటుతోంది.నేషనల్ మెడికల్ కమీషన్ పులివెందుల మెడికల్ కాలేజి కి 50 యం.బి.బి.యస్ సీట్లు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్దు అని చెప్పడం అసమర్ధతకు పరాకాష్ట.,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయకుండా 10 లోపు విద్యార్థులు వుండే దాదాపు 5వేల స్కూల్లను మూసివేయాలనుకోడం దారుణం వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని విమర్శించిన టిడిపి ఈ 100 రోజుల్లో 25 వేల కోట్ల రూపాయలు అప్పు చేయడం విడ్డూరం. అని అన్నారుకోడలికి బుద్ధి చెప్పి అత్తతెడ్డునాకినట్లుంది.కాబట్టి చంద్ర బాబు ప్రభుత్వం మంచి ప్రభుత్వం ఏ మాత్రం కాదు.ఇది ముంచే ప్రభుత్వం,చేతగాని అసమర్థ ప్రభుత్వం.పని నాస్తి - ప్రచారం జాస్తి.,ఇప్పటికైనా వట్టిమాటలు కట్టిపెట్టి గట్టి మేల్ తలపెట్టవోయ్ అన్న గురజాడ సూక్తిని బాబు ప్రభుత్వం పాటించడం మంచిది.,లేకపోతే జగన్ ప్రభుత్వానికి పట్టిన గతే బాబు ప్రభుత్వానికి కూడా పడుతుంది.తస్మాత్ జాగ్రత్త!

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.